# ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే




8లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 7, జూన్ 2024 16 పేజీలు




# దూసుకుపోతున్న తీన్మార్







ప్రభాతవార్త, సూర్యాపేట / నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త : నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతుంది. ఈనెల 5 న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమైంది. 96 టేబుల్స్ పై కౌంటింగ్ ప్రారంభించారు. ముందుగా బండిల్స్ కట్టి ఒక్క టేబుల్ పై 1000 ఓట్లను లెక్కించారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల వరకు మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి మూడు రౌండ్లు కౌంటింగ్ పూర్తయింది. నాల్గవ రౌండ్ ను ప్రారంభించారు. మూడు రౌండ్ల కౌంటింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మెజార్టీతో దూసుకుపోతున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి రెండవ స్థానంలో, బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రతి రౌండ్ లోను కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆధిక్యతను కనపరిచారు. చల్లని ఓట్లు పెద్ద మొత్తంలో నమోదవుతున్నాయి. కొందరు గ్రాడ్యుయేట్స్ బ్యాలెట్ పత్రాల వెనుక భాగంలో రాయడం వారి అవగాహన లేని తనానికి నిదర్శనం అంటున్నారు.

- నాలుగవ రౌండ్ పూర్తయ్యేసరికి తీన్మార్ మల్లన్నకు 18,565 ఓట్ల మెజార్టీ
- ఎక్కువ సంఖ్యలో చెల్లని ఓట్లు నమోదు
- రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు
- ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభం
- నేడు వెలువడనున్న ఫలితం



వివరాలు 16 పేజీలో...

- మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న సెగ్రిగేషన్ షెడ్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- ప్రజాధనం దుర్వినియోగం



# లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం

వివరాలు 2లో..

భువనగిరి, ప్రభాతవార్త : మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని పల్లెల్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సేంద్రియ ఎరువులను తయారు చేయాలనే మహోన్నత లక్ష్యంతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరూపయోగంగానే అనేక గ్రామాల్లో దర్శనమిస్తున్నాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన చెట్లు లక్ష్యం నెరవేరకుండా నిరూపయోగంగా దర్శనం ఇవ్వడమే కాకుండా మందుబాబులకు అడ్డాలుగా మారుతున్న సంఘటనలు జిల్లాలో అనేకం ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలో 421 గ్రామపంచాయతీలు ఉండగా ... అందులో 416 గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణానికి (తడి,పొడి చెత్త వేరు చేసే నిర్మాణ షెడ్లు) రూ.2,50వేల చొప్పున నిధులు మంజూరు చేశారు.

- విస్తరించిన నైరుతి రుతుపవనాలు
- వానాకాలం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం
- వ్యవసాయ పనులకు సమాయత్తమవుతున్న రైతులు
- అందుబాటులో విత్తనాలు



# నేడు మృగశిర కార్తె ప్రవేశం

ప్రభాతవార్త, సూర్యాపేట: ఈ సంవత్సరం వేసవిలో ఎండలు దంచి కొట్టాయి. 50 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమైదన సంగతి తెలిసిందే. చాలాకాలం తర్వాత తీవ్ర ఎండలను ప్రజలు ఈ సంవత్సరం చూశారనేది జగమెరిగిన సత్యం, ఒకవైపు ఉక్క పోత మరోవైపు తీవ్ర ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తారు. ఎక్కువ సమయం ఇళ్లకు పరిమితమయ్యారు. ఏసీలు, కూలర్లకు అతుక్కుపోయారు. శీతల పానీయాలు సేవించి కాలం గడిపారు. రెండు నెలల పాటు ఎండలతో అల్లాడిపోయిన జనం నేడు మృగశిర కార్తె ప్రవేశంతో ఊపిరి పీల్చుకోనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. జిల్లాలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం చల్లబడింది. కొంతమేరకు ఉక్క పోత ఉన్నప్పటికీ నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో ఎండ వేడిమి తగ్గింది. మే 25న రోహిణి కార్తె ప్రవేశించింది. పక్షం రోజులపాటు ఎండలు మంట ఎక్కాయి. గురువారంతో రోహిణి కార్తె ముగిసింది. నేడు మృగశిర కార్తె ప్రారంభం కానుంది.

2వ పేజీలో...

# నేడు మృగశిర కార్తె ప్రవేశం

మొదటి పేజీ తరువాయి

రైతులు వానాకాలం వ్యవసాయ పనులకు సమాయత్తమవుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం విత్తనాలను అందుబాటులో ఉంచింది. కొనుగోలు చేసుకునే పనిలో రైతులు ఉన్నారు. గడచిన వానాకాలం, యాసంగి సీజన్‌లో తీవ్ర వర్షా భావ పరిస్థితిల కారణంగా పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడతాయని ఆశిస్తూ రైతులు అదునులో వానాకాలం వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతున్నారు. అంతేకాకుండా ఈ సీజన్‌పై కొండంత ఆశలు పెట్టుకున్నారు. సీజన్ కలిసొస్తుందని ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు అని భావిస్తున్నారు. నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో రైతుల ఆశలు చిగురించాయి. అధికారులు వానాకాలం వ్యవసాయ కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. ఎన్ని ఎకరాల్లో ఏఏ పంటలు సాగు చేయాలో ప్రణాళికను ప్రకటించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. వరి, పత్తి తదితర విత్తనాలను కూడా అందుబాటులో ఉంచారు. నకిలీ విత్తనాల భారిన రైతులు పడకుండా అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో రైతులను చైతన్య పరుస్తున్నారు. పలు శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీలు ఏర్పడి నకిలీ విత్తనాలను అరికట్టే విషయంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ముందుగా మెట్ట పంటలైన కంది, పెసర, వేరుశనగ, జొన్న, పత్తి తదితర పంటలను సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మృగశిర కార్తె రైతులకు వ్యవసాయ పనులను ప్రారంభించేందుకు తోడ్పడుతుంది. సూర్యుడు ఏ నక్షత్రంలో అయితే ప్రవేశిస్తాడో ఆ నక్షత్రం ఆధారంగా కార్తె పేరును పిలుస్తారు. అశ్విని మొదలుకొని రేవతి నక్షత్రం వరకు మొత్తం 27 నక్షత్రాలు ఉంటాయి. సూర్య భగవానుడు ఏ నక్షత్రంలో అయితే ప్రవేశిస్తాడో దాని ఆధారంగా కార్తెను నిర్ణయించడం జరుగుతుంది. మృగశిర కార్తెలో ఋతుపవనాలు విస్తరించి తొలకరి జల్లులు పడుతాయి. దీంతో రైతులు దుక్కులు దున్ని పంటల సాగుకు శ్రీకారం చుడతారు. మృగశిర కార్తె ప్రారంభం రోజున చేపలు తింటే వ్యాధులు దరి చేరని ప్రజల విశ్వాసం. చేపమందును కూడా అందజేస్తారు. వ్యవసాయధారులు కార్తెల ఆధారంగానే పంటల నిర్ణయము చేస్తారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం సాగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. వరి సాగు చేసే ఆయకట్టును నిర్ణయించారు. ఎన్ని క్వింటాళ్ల విత్తనాలు కావాలో ప్రణాళికలో పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో 5,10,200 ఎకరాల ఆయకట్టు ఉండగా 2,93,650 మంది రైతులు ఉన్నారు. వీరికి 71,020 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం ఉందని అధికారులు నిర్ణయించారు. సూర్యాపేట జిల్లాలో 4,66,300 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు 2,34,900 మంది రైతులు ఉండగా 54,630 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని నిర్ణయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,91,776 ఎకరాల ఆయకట్టు ఉండగా 1,60,678 మంది రైతులు ఉండగా 41,013 క్వింటాళ్ల వరి విత్తనాలు అవసరం ఉన్నట్లు కార్యాచరణ ప్రణాళికలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచి రైతులకు సరఫరా చేస్తున్నారు. విత్తనాల ఎంపీకలో జాగ్రత్తలను పాటించాలని అధికారులు రైతులకు సూచిస్తున్నారు. లేని పక్షంలో దిగుబడులు, పెట్టుబడులపై ప్రభావం చూపి నష్టాన్ని ఎదురుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. విత్తనాలు కొనుగోలు చేసుకున్నప్పుడు రసీదులను కూడా తీసుకోవాలని అనుమానం వస్తే అధికారులకు తెలియజేయాలని సూచిస్తున్నారు. నకిలీ విత్తనాలపై వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు నిఘా ఉంచి అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల నకిలీ విత్తనాలను పట్టుకొని కేసులు కూడా నమోదు చేశారు. దీంతో రైతులు కూడా విత్తనాల కొనుగోలు విషయంలో మరింత జాగ్రత్త పడుతున్నారు. ముఖ్యంగా నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్‌లోకి విపరీతంగా వస్తున్నాయి. దీంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు పది లక్షల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కాగా వరి విత్తనాల్లో సన్న రకాల సాగు మరోసారి తెరపైకి వచ్చింది. సన్న ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సన్నాలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. బోనస్ ప్రకటనతో సన్నాళ్ల సాగుకు డిమాండ్ పెరగనుండి. బోనస్ రావాలంటే సన్నాలు సాగు చేయక తప్పదు. అదేవిధంగా పలుచోట్ల రైతులు శ్రీ వరి సాగుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందే అవకాశం ఉండటంతో శ్రీవారి సాగుపై దృష్టి సారించారు. అధికారులు కూడా గ్రామాల్లో రైతులకు శ్రీ వరి సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ మృగశిర కార్తె ప్రవేశానికి ముందే రుతుపవనాలు విస్తరించాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనము కొనసాగుతుంది. దీంతో చాలాచోట్ల ఉరుములు, మెరుపులుతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణం చల్లబడటంతో పాటు భూమిలో తేమశాతం పెరుగుతుంది. ఈ క్రమంలో రైతులు దుక్కులు దున్ని వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్నారు.

## లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం



మొదటి పేజీ తరువాయి

ఈ షెడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయలు మంజూరు అయిన అధికారుల పర్యవేక్షణ కొట్టొచ్చినట్లు కనిపిస్తుండడంతో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం నెరవేరకుండానే గాడి తప్పుతున్న వాతావరణం పల్లెల్లో కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జిల్లా పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలు మాత్రం గ్రామాల్లో సేకరించిన చెత్తను సేగ్రిగేషన్ షెడ్లకు తరలించి, తడి, పొడి చెత్తను వేరే చేస్తున్నప్పటికి సేంద్రియ ఎరువులను తయారు చేయడానికి సంబంధిత గ్రామపంచాయతీ కార్మికులకు స్పష్టమైన అవగాహన కల్పించకపోతుండడంతో ప్రభుత్వ ఆశయం నీరు గారి పోతుందే తప్ప లక్ష్యం నెరవేరడం లేదు. కొన్ని సెగ్రిగేషన్ షెడ్లు గ్రామాలకు సమీపంలోనే నిర్మించడంతో తడి, పొడి చెత్త సేకరణ దేవుడెరుగు కానీ నిత్యం బంబుబాబులకు అడ్డాలుగా మారుతున్న సంఘటనలు యాదాద్రి భువనగిరి జిల్లాలో లేకపోలేదు. అనేక గ్రామాల్లో నేటికి డంపింగ్ యార్డులు సైతం అసంపూర్తిగానే ఆగిపోయిన సంఘటనలు ఉన్నట్లు సమాచారం. రామన్నపేట, మోటకొండూర్, ఆలేరు మండలాల పరిధిలోని కొన్ని గ్రామాల్లో నిర్మించిన సెగ్రిగేషన్ చెట్లు నిరూపయోగంగా మారాయి తప్ప ప్రజలకు ఉపయోగకరంగా లేవన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇదే పరిస్థితి జిల్లాలో మరికొన్ని గ్రామాల్లో లేకపోలేదు. ప్రభుత్వం కొండంత లక్ష్యంతో గ్రామాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు సేకరించిన



తడి, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు సేంద్రియ ఎరువులను తయారు చేసి రైతుల అవసరాల నిమిత్తం అమ్మితే గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయ వనరులు చేకూరుతాయనే ఆశయంతో ఈ సెగ్రిగేడ్‌ల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధుల మంజూరుకు పచ్చ జెండా ఊపింది. అనేక గ్రామాల్లో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యం ఒకదారి అయితే అధికారుల ఒత్తిడితో సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించారే తప్ప ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తడి, పొడి చెత్తలను వేరు చేయకపోవడమే కాకుండా నిరూపయోగంగా వదిలేస్తుండడంతో లక్షల రూపాయలతో నిర్మించిన



సేగ్రిగేషన్ షెడ్లు నిరూపయోగంగా మారుతున్నాయి. ప్రభుత్వం ఏ లక్ష్యంతో అయితే సెగ్రిగేషన్ చెట్లను నిర్మించారో ఆ లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ అధికార యంత్రాంగం మేల్కొని తడి, పొడి చెత్త సేకరణను వేరు చేయడంతో పాటు సేంద్రియ ఎరువులను తయారు చేయడానికి స్థానిక గ్రామపంచాయతీ సిబ్బందికి ఎప్పటికప్పుడు స్పష్టమైన అవగాహన కల్పించడంతో పాటు లక్షల రూపాయలతో నిర్మించిన సేగ్రిగేషన్ చెట్లను వినియోగంలోకి తెచ్చేందుకు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పోలీసు అధికారులకు కొత్తచట్టాలపై అవగాహన ఉండాలి

### -వెస్ట్‌జోన్ డీసీపీ పీ.సీతారాం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జూలై 1నుంచి అమలు కానున్న నూతన చట్టాలపై ప్రతీ ఒక్క పోలీసు అధికారి కొత్తచట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని వెస్ట్‌జోన్ డీసీపీ పోలీసు అధికారులను సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝూ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించడంలో భాగంగా విడతల వారీగా ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో భాగంగా గురువారం స్థానిక యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను వెస్ట్‌జోన్ డీసీపీ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట డివిజన్లకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో డీసీపీ సీతారాం మాట్లాడుతూ జూలై ఒకటవ తేదీ నుంచి దేశవ్యాప్తంగా కొత్తచట్టాలను అమలుచేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా జూలై 1వ తేదీనుంచి కొత్తచట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్తచట్టాల గురించి ప్రతీ ఒక్క అధికారి, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఇందులో భాగంగా జిల్లా పోలీసులందరికి విడతల వారీగా శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. కొత్తచట్టాలైన భారతీయ న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాఅధినియం-2023 చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై అవగాహన రావాలంటే నేర్చుకోవాలనే తపన మనలో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ సీఐ ఎల్.రఘుపతిరెడ్డి, ఎస్ఐ సృజన్, నర్మెట ఎస్ఐ కె.శ్రీకాంత్‌తోపాటు కె.అనిల్‌కుమార్, పి.బాబు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చిట్యాల ప్రభాతవార్త**

చిట్యాల మండల కేంద్రానికి చెందిన మృతురాలు బుర్ర వెంకటటక్ష్మి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ మహిళ విభాగం లో సీనియర్ నాయకురాలుగా పనిచేసిన వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు చిలుకల రాజకొమురయ్య, ఓరం సమ్మయ్య, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్, మాజీ సర్పంచులు పూర్ణచంద్రరావు, మన్నెం శ్రీనివాసరావు, గుర్రపు తిరుపతి, అల్లం రాజు, ఆరేపల్లి నరసింహారాములు, గంగాధరి రవీందర్, శనిగరపు మొగిలి, బుర్ర మల్లేష్, పాల్గొన్నారు.

## స్వామి గౌడ్‌కు మాతృవియోగం



**నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త**

మండలంలోని షాపల్లి గ్రామ మాజి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దగోని స్వామి గౌడ్‌కు మాతృ వియోగం సంభవించింది.ఆయన మాతృమూర్తి సిద్దగోని లింగమ్మ అకాల మరణం చెందగా ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు స్థానిక నాయకులు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండు కార్లు ఎదురెదురుగా ఢీ: ఇరువురికి తీవ్రగాయాలు

–బెలూన్స్ ఓపెన్‌తో తప్పిన ప్రమాదం

మిర్యాలగూడ, జూన్ 6 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణం హనుమాన్‌పేట ప్లైఓవర్‌పైన గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇరువురు తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కార్లలో బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రాణాపాయం తప్పిన సంఘటనచోటు చేసింది. మిర్యాలగూడ ఒన్‌టౌన్ ఎస్ఐ శ్రీనునాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. హైద్రాబాద్‌లోని రామచంద్రగూడెంకు చెందిన సోదరులు ఊట్ల రామారావు, ఊట్ల ప్రసాద్‌రావులు తమ ఎక్స్‌యువి700కారులో అంధ్రప్రదేశ్‌లోని గురజాల వెళ్తుండగా మిర్యాలగూడ ప్లైఓవర్‌పైకి చేరుకుగానే స్కార్పియో వాహనంలో నల్లగొండ వైపు వేగంగా వెళ్తున్న మెకానిక్ పొదిల వేణు కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని అవతల రోడ్డుపైకి వెళ్లి ఎదురుగా వస్తున్నఎక్స్‌యువి కారును బలంగా ఢీకొట్టడంతో కార్లు రెండు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యాయని తెలిపారు. ఈ ప్రమాదంలో స్కార్పియో డ్రైవర్ పొదిల వేణు, ఊట్ల ప్రసాద్‌రావులు తీవ్రంగా గాయాలకు గురికాక, రామారావు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఒన్‌టౌన్ పోలీసులుసంఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. కార్లలో ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్‌కావడంతో ప్రాణాపాయం తప్పినట్లు అయిందని, లేకపోతే ప్రాణనష్టం జరిగేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐశ్రీనునాయక్ తెలిపారు.



## అనారోగ్యం భారిన పడిన ఆర్ఎంపి వైద్యునికి కంబాల శివలీల ఫౌండేషన్ చేయూత

గుర్రంపోడ్, జూన్ 6, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండల మొసంగి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు మహేశ్వరం చంద్రమౌళి గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకొని గురువారం కంబాల శివలీల ఫౌండేషన్ చైర్మన్ శివలీల మొసంగి గ్రామానికి వెళ్ళి అన్న భీముని ప్రభాకర్ అన్నపూర్ణ ఆర్ఎంపి వైద్యుడు బడుగుల శ్రీనివాస్ యాదవ్, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎండి మునీర్ షరీఫ్ మొదలగు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను చంద్రమౌళి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శివలీల మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా భావంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక సేవాకర్తలు దాసోజు కృష్ణమా చారి, బడుగుల శ్రీనివాస్ యాదవ్, కటకం శివ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జూనియర్ సివిల్ జడ్జీ వైష్ణవి

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి విరివిగా మొక్కలు నాటాలని చౌటుప్పల్ సివిల్ జూనియర్ కోర్టు జడ్జీ మహాంతి వైష్ణవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోర్టు ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటి భావి తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అద్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, కోశాధికారి పడమటి మహిపాల్‌రెడ్డి, న్యాయవాధులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, శ్రీకాంత్, ఎండి.ఖయ్యూం పాషా, శ్రీశైలం, రాఘవేంద్ర, సూపరిండెంట్ నరేష్, కోర్టు సిబ్బంది తదితరులున్నారు.

## జడ్పీచైర్మన్ పరామర్శ

నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు షాపల్లి గ్రామ మాజి సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ మాతృమూర్తి సిద్దగోని లింగమ్మ గురువారం అకాల మరణం చెందారు.నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి గ్రంధాలయ సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ సంతాపాన్ని తెలిపారు.



## పరిశుభ్రత లోపించిన పురపాలక కార్యాలయం

కోదాడ ప్రభాతవార్త:





స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పరిశుభ్రత లోపించి అపరిశుభ్రతతో కంపు కొడుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒర్సు వేలంగి రాజు తెలిపారు. గురువారం పురపాలక సంఘ కార్యాలయంలో కార్యాలయ ఆవరణ లోపలి గదులలో ఆపరిశుభ్రతను పరిశీలి శుభ్రపరచాలంటూ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాలను కాపాడవలసిన మున్సిపాలిటీ కార్యాలయంలోనే అపరిశుభ్రత నెలకొన్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు పరిశుభ్ర వాతావరణాన్ని ఎలా అందిస్తారని ఆయన ప్రశ్నించారు. తక్షణమే సూంబంధిత అధికారులు స్పందించి కార్యాలయ పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతకు దోహదపడాలన్నారు.

## ప్రతిభా విద్యార్ధినీ హర్షితారెడ్డికి

### ఎస్ఐబి ఆర్థిక తోడ్పాటు

చౌటుప్పల్, జూన్ 6 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బొమ్మిరెడ్డి మల్లారెడ్డి–పుష్పలతల కుమార్తె బొమ్మిరెడ్డి హర్షితారెడ్డి ఇటీవల ప్రక టించిన ఎస్సెస్సీ వార్షిక ఫలితాల్లో 10/10 జిపిఎ సాదించారు. ప్రతిభా వంతులైన పలువురు విద్యార్థులకు ఎస్‌బిఐ బ్యాంకు వారు ఆన్‌లైన్ పరీక్షలు నిర్వ హించారు. ఎస్‌బిఐ నిర్వహించిన పరీక్షల్లో సైతం హర్షితారెడ్డి ప్రతిభ కనపర్చడంతో ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్‌బిఐ వారు రూ.20 వేల నగదును ఆమె ఖాతాలో జమ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ తెలిపారు. ప్రతిభావంతులుగా తీర్చిదిద్దిన ప్రిన్సిపల్ సరోజమ్మను బ్యాంకు మేనేజర్ అభినందించారు. అదే విధంగా ప్రతిభ కనపర్చిన ప్రతి విద్యార్థికి తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో పాడి గేదే మృతి

హాలియా, ప్రభాతవార్త, జూన్ 6:



విద్యుత్ షాక్‌తో పాడిగేదే మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. అనుముల మండలం మారేపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె. బిస్మిల్లా అనేరైతుకు చెందిన పాడిగేదే మేతకు వెళ్లి గ్రామ శివారులో వ్యవసాయ బావి వద్ద విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందినట్లు తెలిపారు. పాడి గేదే విలువ సుమారు 1,20,000 ఉంటుందని బాదితుడు విలపిస్తున్నాడు. ప్రభుత్వం తనను అదుకోవాలని కోరారు.

## బడిబాట ప్రారంభం

గుర్రంపోడ్, జూన్ 6, ప్రభాతవార్త:




ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటి, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాలొన్నారు.

## నర్సింహాచారి మృతికి దూదిమెట్ల నివాళి

చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన నాగార్జున నర్సింహచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మృతుడి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మ, సంతాప సభకు రాష్ట్ర ఫిష్ అండ్ గోట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందోజు లక్ష్మణాచారి, అవుల ఆనంద్, శ్రీనివాస్‌చారి, మారోజు శ్రీనివాస్ చారి, మారోజు మహేష్, దుబ్బాక నవీన్‌రెడ్డి, మారోజు కిరణ్, మారోజు రాజు, రాపోలు మహేష్, ఐతరాజు స్వామి, రాపోలు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతులకు నివాళులు అర్పించిన ఉషయ్య

నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన పోతె నరసింహ, బిజా ్జల సత్తయ్యలు అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతదేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



కోదాడ వార్త

# బడి బాటకు కదం తొక్కిన ఉపాధ్యాయులు

-సర్కారీ బడిబాట షురూ

-విద్యార్థుల నమోదుకు గడప, గడపకు ఉపాధ్యాయులు

అనంతగిరి (ప్రభాతవార్త):

సర్కారీ బడిబాట గురువారం నుండి షురూ అయింది. మండలంలోని త్రిపురవరం, గొండ్రియాల శాంతినగర్, అనంతగిరి, అమీనాబాద్, పాలవరం, సింగారం హైస్కూల్స్‌తో పాటు అన్ని గ్రామాల ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాటకు కదం తొక్కారు. తమ పాఠశాల పదవ తరగతి ఫలితాల కరపత్రాలకు గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలయ్యే సంక్షేమ పథకాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురవరం హై స్కూల్ హెచ్ఎం పొనుగోటి కోటయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు బంధం వెంకటేశ్వర్లు, గంధం కృష్ణయ్య, గొండ్రియాల హెచ్ఎం, మండల నోడల్ అధికారి తల్లాడ శ్రీనివాస రావు, శాంతినగర్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగమ్మ, సింగారం హై స్కూల్ హెచ్ఎం శేఖర్, పాలవరం హై స్కూల్ హెచ్ఎం వెంకటయ్య, అమీనాబాద్ హై స్కూల్ హెచ్ఎం సుజాత, అనంతగిరి హై స్కూల్ హెచ్ఎం సుకన్య, యూపీఎస్ హెచ్ఎంలు బొల్లి కొండ కోటయ్య, విజయ రాణి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు సుధాకర్, ఆర్ఆర్‌కే రెడ్డి, ఒరుగుంటి రంగారావు, శాంతయ్య, మస్తాన్, బాలాజీ, బంధం వెంకటేశ్వర్లు, గంధం కృష్ణయ్య, రామారావు, భావ సింగ్, శౌరి, ప్రవీణ, పిడమర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు వాలీబాల్ పంపిణీ

కోదాడ (ప్రభాతవార్త):



పట్టణంలోని జిల్లా బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతున్న ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరానికి పట్టణానికి చెందిన రియల్ వ్యాపారి షేక్ ఆదాం గురువారం రెండు వాలీబాల్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినంద నీయమని, క్రీడాకారులు ప్రోత్స హించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు శిక్షణ శిబిరం ద్రోహద పడుతుందని, ప్రతి ఒక్కరు ఈ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్య త్తులో కూడా తప్పనిసరిగా తన వంతు కృషి ఉంటుందని ఈ సంద ర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ ఎసిస్టెంట్ మేనేజర్ చెరుకు అశోక్, మంద శ్రీనివాసరావు, రామిశెట్టి రంగారావు, న్యాయవాది ఈదుల కృష్ణయ్య, అలెక్స్, పాముల భాస్కర్, నాయుడు, బీముల వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ

మునగాల (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ముకుందాపురం గ్రామానికి చెందిన మాదాసు సైదయ్య మృతి చెందడంతో ప్రమాద బీమా చెక్కును అతని భార్య జానమ్మకు అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్త మాదాసు సైదయ్య పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పని చేసేవారన్నారు. ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉన్నందువలన పార్టీ ద్వారా ప్రమాద బీమా నుండి వచ్చిన రెండు లక్షల చెక్కును భార్య జానమ్మకు చెక్కును అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్రా సత్యనారాయణ రెడ్డి, నూకమల్ల రామకృష్ణ, లక్ష్మయ్య, ఇంద్రశేఖర్ రెడ్డి, నాగయ్య, నరసయ్య, ఉపేందర్, సతీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ (ప్రభాతవార్త):

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించే కోదాడ కోర్టులలో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్యాం కుమార్ కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న కేసులలో కక్షిదారులు రాజీ పడడం వల్ల వారి సమయం, ధనం ఆదా అవుతాయన్నారు. లోక్ అదాలత్ నిర్వహణకు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు నాళం రాజన్న, తాటి మురళీలను, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, 1వ, 2వ అదనపు కోర్టులకు గాను న్యాయవాదులు ఆవుల మల్లికార్జున రావు, అర్వపల్లి పవన్‌లను ఆయన నియమించారు. సభ్యులుగా నియమితులైన వారు లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో కోర్టు సిబ్బందికి సహకరించాలని ఆయన ఆదేశాలు జారీ చేసారు.

## తాడువాయి తండాలో బడిబాట

మునగాల (ప్రభాతవార్త):




మండల పరిధిలోని తాడ్వాయి తండాలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా తాడువాయి తండలో విద్యార్థులచే ర్యాలీ తీసి ప్రభుత్వ బడి విధి విధానాలను ప్రజలకు వివరిస్తూ తెలియజేప్పారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే ఆర్థిక భారం లేక పోవడంతో పాటు చక్కటి విద్యాభ్యాసం ఉచిత విద్య పుస్తక పంపిణీ పౌష్టికాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పాఠశాల బలోపేతం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్ రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బడిబాట ర్యాలి

నడిగూడెం జూన్ 6 (ప్రభాతవార్త



మండలంలో గురువారం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. తెల్లబెల్లి,రత్నవరం తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామ వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు, వెంకటాచారి, ముజ్బూరు రహమాన్, సైదులు, బిక్షం, శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు రామాంజలిదేవి, ధనమూర్తి,శ్రీదేవి, సైదారావు, ఉమామహేశ్వరరావు, నందిగామ రామారావు, వెంకటరమణ, రజని,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సప్లమెంటరీ పరీక్షలు

నడిగూడెం జూన్ 6 (ప్రభాతవార్త

పదవతరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈనెల 3న పరీక్షలు ప్రారంభమయ్యాయి. గురువారం హుజూర్‌నగర్ సూర్యాపేట పరీక్షా కేంద్రాల్లో 56మంది విద్యార్థులకు గాను 18మంది విద్యార్థులు హాజరయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. 38 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు. రెండు పరీక్షాకేంద్రాలను డిఇవో అశోక్, ఫ్లయింగ్‌స్కాడ్ బృందం తనిఖీ చేశారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు డిఇవో తెలిపారు.

## హరితహారానికి మొక్కలు సిద్ధం

నడిగూడెం,(ప్రభాతవార్త :

వచ్చే నెలలో నిర్వహించే హరితహారం కార్యక్రమానికి నర్సరీలలో మొక్కలను సిద్ధం చేశారు. మండలంలో 15 గ్రామపంచాయతీలలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచారు. గానుగ, టేకు, మద్ది, సపోట, వేప, చింత, తదితర మొక్కలను గత 6 మాసాలుగా నర్సరీలలో పెంచుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నర్సరీలను ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేశారు. సిబ్బందిని నియమించి మొక్కల పెంపకానికి చర్యలు తీసుకున్నారు. కొన్ని నర్సరీలలో 20వేల మొక్కలు, మరికొన్ని నర్సరీల్లో 40వేల మొక్కలను పెంచారు. వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. వచ్చే నెలలో హరితహారంలో భాగంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టేందుకు అధికారులు కార్యచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు ఏఏ గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటాలే ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ గెలుపుపై హర్షం

కోదాడ (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గెలుపు పట్ల స్థానిక మున్నూరు కాపు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కోదాడ నియోజకవర్గం మున్నూరు కాపు మహిళల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గెలుపు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సూచితం అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి, డాక్టర్ ఘంటా నాగమణి, కనకదుర్గ, గురు లక్ష్మీదేవి, ప్రమీల, ప్రియాంక, రేణుక, శ్రీదేవి, లక్ష్మీప్రసన్న, భారతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చూపిస్తాం

నడిగూడెం జూన్ 6 (ప్రభాతవార్త

జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చూపిస్తామని ఆపార్టీ మండల అధ్యక్షులు దున్నా సతీష్ అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం బిజెపి బలం పెరిగిందన్నారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపి అన్నారు. లోకసభ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలుపొంది పార్టీ బలాన్ని చాటుకుందన్నారు. ప్రజాసమస్యలపై క్షేత్రస్థాయిలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు యూనిఫాంలు పాఠ్యపుస్తకాలు పాఠశాలలు పునప్రారంభం నాటికి అం దచేయాలన్నారు. స్థానిక సంస్థలలో సత్తా చాటేందుకు బిజెపి ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా ము ందుకు సాగుతున్నారన్నారు.



దున్నా సతీష్

# చక్కెర, ఉప్పు తగ్గించకపోతే డేంజర్ బెల్స్..!

**- అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్‌వల్ల జబ్బుల ముప్పు అధికం..!!**

**- ప్రొటీన్ సప్లిమెంట్లతో కిడ్నీలు పాడయ్యే ప్రమాదం**

**- ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ కొత్త ఆహార మార్గదర్శకాలు**

*జనగామ టౌన్, ప్రభాతవార్త :*

రోగాల ముప్పును తగ్గించుకునేందుకు చక్కెర, ఉప్పును తినడాన్ని తగ్గించాలని ప్రజలకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) సూచించింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసీఎంఆర్) ఆధీనంలోని ఎన్ఐఎన్ 13సంవత్సరాల తరువాత కొత్త ఆహార నియమావళిని ప్రకటించింది. ప్రజలు ఆహారం, జీవనశైలిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించింది. మొత్తం జబ్బుల్లో 56.4జబ్బులకు కారణం అనారోగ్యకర ఆహారమేనని పేర్కొంది. ఆరోగ్యకర ఆహార అలవాట్లు, శారీరక శ్రమ వల్ల గుండెజబ్బులు, బీపీ ముప్పు భారీగా తగ్గడంతోపాటు టైప్2 మధుమేహం ముప్పు 80శాతం వరకు తగ్గుతుందని తెలిపింది. అకాల మరణాల ముప్పును గణనీయ స్థాయిలో తగ్గించవచ్చని పేర్కొంది. వంటల్లో నూనెల వినియోగాన్ని తగ్గించాలని, నూనెగింజలు, నట్స్, సీఫుడ్ ద్వారా శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్స్‌ను పొందాలని సూచించింది.

**- సమతుల ఆహారం ఇలా..:**

చక్కెర, కొవ్వులు ఎక్కువగా ఉండే అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలను ఎక్కువగా తినడం, శారీరక శ్రమ లేకపోవడం, విభిన్న ఆహారాన్ని తీసుకోకపోవడం కారణంగా ఊబకాయం, సూక్ష్మపోషక లోపాలు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని సంస్థ పేర్కొంది. రోజుకు 20నుంచి 25గ్రాములకంటే ఎక్కువ చక్కెర తీసుకోవద్దని, మనం తినే కార్బోహైడ్రేట్స్ నుంచే ఇంత మొత్తం చక్కెర శరీరానికి అందుతుంది కాబట్టి వేరుగా చక్కెర కలిపిన పానీయాలు, ఆహారాన్ని తగ్గించాలని సూచించింది. సమతుల ఆహారాన్ని తీసుకోవాలని, శరీరానికి అందే క్యాలరీల్లో 46శాతం ధాన్యాలు, మిల్లెట్స్ నుంచి, 15శాతం క్యాప్పులు, మాంసం, బీన్స్ నుంచి మిగతా క్యాలరీలు కూరగాయలు, పండ్లు, పాలు, నట్స్ నుంచి అందేలా చూసుకోవాలని తెలిపింది. శరీరానికి ఇచ్చే మొత్తం క్యాలరీల్లో చెక్కర ద్వారా అందేవి ఐదుశాతం లోపు మాత్రమే ఉండాలని, కొవ్వు ద్వారా 30శాతం లోపు ఉండేలా చూసుకోవాలని సూచించింది.

**- ప్రొటీన్ సప్లిమెంట్లు వాడొద్దు..:**

కండలు పెంచేందుకు ప్రొటీన్ పౌడర్లు, సప్లిమెంట్‌లు ఎక్కువగా తీసు కోవడం వల్ల అనేక ప్రమాదాలు ఉన్నాయని ఎన్ఐఎన్ పేర్కొంది. వీటివల్ల కిడ్నీలు పాడయ్యే ముప్పు ఉంటుందని, ఎముకలు క్షీణిస్తాయని తెలిపింది. శరీర బరువులో ఒక కిలోకు రోజుకు 1.6గ్రాముల కంటే ఎక్కువ ప్రొటీన్ తీసుకుంటే అది కండలు పెరిగేందుకు కూడా ఉపయోగపడదని పేర్కొంది.

# నాలాలు ఇలా..వరదొస్తే నీరు పోయేదే ఎలా?

**నగరంలో నాలాల పరిస్థితి అస్తవ్యస్థం**

**పూడికతీతపై నిర్లక్ష్యం**

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ నగరంలోని ప్రధాన నాలాలతో పాటు డ్రైనేజీ కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలతో పాటు మట్టి కుప్పలకు నిలయాలుగా మారాయి. వీటిని తొలగించకపోతే రాబోయే వర్షాకాలంలో ముంపు తప్పదని స్థానికులు అంటున్నారు. గతంలోనే భారీ వర్షాలకు కురిస్తే వరద నీరు బయటకెళ్లడం కష్టమేనని ఇంజనీర్ల పరిశీలనలో తేలింది. ఇక రేపే, మాపో రుతుపవనాల రాకతో ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారీ వర్షాలు కురిస్తే నగరంలో చాలా కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.



ఇటీవల చిన్నపాటి వానకే నాలాలు పొంగి నగరంలోని రోడ్లు జలమయ్యాయి. ఎన్నికల కోడ్, ప్రజావాణి రద్దుతో బల్దియా అధికారులు సకాలంలో స్పందించక అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడడమే కాకుండా గత రెండు నెలలుగా నగరంలో కూల్చడం నుండి కట్టడం వరకు ఏ సమస్యలు కూడా పరిష్కారం కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సమస్యలు ఇంకా పెరిగి పోయి అభివృద్ధి కుంటు పడి పోయింది. మే నెలలో సుమారు 90 లక్షలతో వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో దాదాపు 29 నాలాల్లో పూడికతీత పనులు చేశారు. కాని ఎన్నికల నిబంధనలు కారణంగా టెండర్లు పిలవకుండా నామినేషన్‌పై పనులు కేటాయించకుండా గుత్తేదారులు మాత్రం పైపైన పూడిక తీసి నాలాలకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారం మాత్రమే తొలగించి మట్టి ఇసుక మేటలు వదిలేశారు. నాలాల గుండా వరద నీరు సులభంగా వెళ్లే అవకాశం లేకపోవడంతో చినుకు పడగానే వరద నీరు పైకి వచ్చి ముంపు ప్రాంతా లను ముంచేయడంలో ఎటువంటి సందేహం లేదు.



**రెండు డివిజన్లలోని ఫొటోలో ఉదాహరణలు**

వరంగల్ పోచమ్మ మైదాన్, దేశాయిపేట్, లేబర్ అడ్డా, ఆటోనగర్ రోడ్డు, ములుగు రోడ్డు, రంగంపేట, 12 మోరీలు, భద్రకాళి నాలాలో తొల గించని మట్టి, ఇసుక మేటలు వదిలేసిన కార ణంగా ఇటీవల కురిసిన వర్షానికి నగరంలోని నాలాలు పొంగి డ్రైనేజీ కాలువల పరిస్థితి ఇలా ఉంటే స్మార్ట్ సిటీలోని 66 డివిజన్లలోని నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇన్ని రోజులుగా పూడికతీత పనులకు ఇన్నాళ్లూ లోక్‌సభ ఎన్నికల కోడ్ పేరుతో టెండర్లను పిలవలేదు. బుధవారంతో కోడ్ ముగిసినందున ఇకనైనా వరంగల్ నగర పాలక సంస్థ అధికార యంత్రాంగం అత్యవసర పనులపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

**అధికారులు పరిశీలన, సమావేశాలకే పరిమితం**

ముంపు ప్రాంత పరిధిలోని నాలాల్లో ముందస్తు చర్యలకు గాని పూర్తిస్థాయిలో పూడికతీత పనులు గాని చేపట్టడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని నగర ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాధనం వృథా కాకుండా సరైన ప్రణాళికలు, కొత్త ప్రతిపాదనలతో సంబంధిత అధికారులు ముందుకు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మోటార్ సైకిళ్ళు దొంగతనాలు చేస్తున్న ముఠా అరెస్ట్

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

వరంగల్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు నెలల నుండి మోటార్ సైకిల్ దొంగతనాలు చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం వరంగల్ ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సిఐ పవన్ కుమార్, ఎస్సై వెంకన్నలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత మూడు నెలలుగా వరుసగా బైకు దొంగతనాలు జరుగుతుండడంతో డీసీపీ సెంట్రల్ జోన్ భారీ నా పేరు కూడా సతీష్ ఆదేశంతో ప్రత్యేక క్రైమ్ పార్టీని ఏర్పాటు చేశామని, అందులో భాగంగా గురువారం తెల్లవారుజామున వరంగల్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్ సైకిల్ మీద అనుమానాస్పదంగా వస్తున్నారని పోలీసులను చూసి పారిపోతుండగా రంగు ప్రశాంత్, ఈసంపల్లి ప్రేమ్ కుమార్, మరో మైనర్ బాలుని అదుపులోనికి తీసుకొని విచారించగా వారు ముగ్గురు మద్యానికి జల్సాలకు అలవటు పడి ఒక ముఠాగా ఏర్పడి వారి జాల్సలకు సులభంగా డబ్బులు సంపాదించుటకు మోటార్ సైకిల్ దొంగతనం చేయడానికి నిశ్చయించుకుని రాత్రి వేళల్లో తిరుగుతూ అనేక మోటార్ సైకిల్లు దొంగలించారని తెలిపారు. వరంగల్ సెంట్రల్ జోన్ మిల్స్ కాలనీ, ఇంతే జార్ గంజ్, మట్టెవాడ సుబేదారి హనుమకొండ పరిధిలో గత మూడు నెలల నుండి మొత్తం ఎనిమిది మోటార్ సైకిళ్లను దొంగిలించారని దొంగతనం చేసిన మోటార్ సైకిళ్లను రంగు ప్రశాంత్ తన ఇంటి వద్ద ఉన్న నరసింహారావు హాస్పిటల్ దగ్గర ఎవరికి అనుమానం రాకుండా పార్కింగ్ లాగా పెట్టి తన ఊరు నస్కల్, జనగామలో తనకు తెలిసినవారికి మోసపూరిత మాటలు



చెబుతూ తనకు తెలిసిన వారు డబ్బులు అర్జెంటుగా ఉండి తన దగ్గర వాళ్ల బైకులు అమ్ముతున్నారని ముందుగానే రూ.10వేల చొప్పున మూడు బైకులకు 30వేలు వసూలు చేసి గురువారం వారికి మూడు బైకులు ఇవ్వడానికి తెల్లవారుజామున బయలు తేరడంతో వారిని పట్టుకుని మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మోటార్ సైకిళ్లతో పాటు పదివేల రూపాయలు నగదు సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కి పంపించామని తెలిపారు. వీరిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై వెంకన్న, క్రైమ్ పార్టీ రవీందర్ రెడ్డి, శివకృష్ణ, మండపేట, ఉపేందర్‌లను ఏసీపీ, డిసిపిలు అభినందించారు.

# వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*త్రిపురారం,6జూన్,ప్రభాతవార్త:*

ఆచార్య జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో వివిధ వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థులనుండి ఈనెల 26 నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులను ఆహ్వానిస్తున్ననట్లు కెవికె పరిశోధన స్థాన అధిపతి, వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా.ఎన్.లింగయ్య తెలిపారు.గురువారం ఆయన ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 2025-26 విద్యాసంవత్సరంలో వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికి ఈ ఏడాది డిసెంబర్‌నాటికి 15 సంవత్సరాల నుండి 22 సం.ల వయసు గల ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పదవ తరగతి పరీక్షలలో 35శాతం మార్కులు పొందినవారు అర్హులని , ఈ నెల 25న నిర్ణీత ఫీజుతో యూనివర్సిటీ వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.27న ఆన్‌లైన్‌లో ధరఖాస్తుల సవరణకు అవకాశం ఉందన్నారు. సీట్ల వివరాలు రెండేళ్ల ప్రోగ్రాం వ్యవధిగల డిప్లమా ఇన్ అగ్రికల్చర్,బాల బాలికలకు 240 సీట్లు, 3 ఏండ్ల ప్రోగ్రాం కాల వ్యవధిలో డిప్లమా ఇన్ అగ్రికల్చర్,ఇంజనీరింగ్‌లో 90 సీట్లు, ఆర్గానిక్ అగ్రికల్చర్‌లో 60 సీట్లు, ఆర్గానిక్ పాలిటెక్నిక్‌లో కళాశాలలో అందుబాటులో ఉంటాయన్నారు.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సుధగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంకల ఎల్లేష్ యాదవ్, ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్, ఓబీసీ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కుకుట్ల ఇస్తారి, కలకుంట్ల బిక్షపతి, కుంభం సత్తయ్య, సాగర్ల బిక్షపతి, గజం చింటూ, చిక్క నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మొదలుపెట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో మొదలైన పనులను పాఠశాలలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పెంచికలపేట,జీల్గులలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను నాణ్యతగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాలల పునఃప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులను తయారు చేస్తున్న ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మహిళా స్వశక్తి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఏకరూప దుస్తులను నిర్ణీత గడువులోగా అందించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు,మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎంపీడీవో విజయ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజాపేటలో పేదలకు చీరల పంపిణీ

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండల కేంద్రంలో గురువారం ఇందిరా గాంధీ విగ్రహ ప్రాంగణంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. రాజాపేట మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ చేసారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసారు. బీర్ల ఐలయ్య పిలుపుమేరకు శాలువాలు, అట్టహాసాలు చేయకుండా విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేసారు. ప్రతి రాజకీయ నాయకుడు బీర్ల ఐలయ్యని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ప్రతి ఒక్కరు పాల్గొని ఇతరులకు సహాయం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ కోరారు. జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బీర్ల ఐలయ్య మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, భవిష్యత్తులో



మంచి పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవ రాంజీ నాయక్, బొడ్డుల నగేష్ కుమార్, విట్టల్ నాయక్, ఆడెపు శ్రీశైలం, మంచాల వీరేశం, మసిరెడ్డి సురేందర్ రెడ్డి, నవీన్ కుమార్, ఇంజ నరేష్, రంగా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుగట్టు భక్తులకు అన్నదానం

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



ప్రతినెల అమావాస్య సందర్భంగా ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి పోటెత్తే భక్తుల ఆకలిని తీర్చేందుకు యల్లారెడ్డిగూడెం శ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదానం మరియు వృధ్ధాశ్రమం ట్రస్ట్ వారు ప్రతి నెల ఏర్పాటు చేసే మహాఅన్నప్రసాద వితరణను గురువారం ఏర్పాటు చేశారు.దాతల సహకారంతో ఈ కారర్యక్రమాన్ని నిర్వహించడం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని ఆశ్రమ నిర్వాహకులు అన్నారు.కేవలం ఆర్యవైశ్యులకే కాకుండా ఆలయానికి వచ్చే ప్రతీ ఒక్కరికీ అన్నప్రసాదాన్ని అందజేయడం తమకు రామలింగేశ్వరుడు కల్పించిన అదృష్టమని అన్నారు.ఎంతో దూరం నుండి వచ్చే తమకు అన్నప్రసాదం ఏర్పాటు చేయడం వల్ల తమ ఆకలా దప్పులు తీరుతున్నాయని భక్తులు అన్నారు.కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రంగా శేఖర్, మీలా సోమయ్య, శ్రీనివాస్ , ఆశ్రమంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్యకు నివాళులు అర్పించిన పార్టీ నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



పట్టణ కేంద్రానికి చెందిన ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీపతి గణేష్ తాత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి లింగయ్య అనారోగ్యంతో ఇటీవలి అకాల మరణం చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్వాడీలను అరికట్టడంలో ముఖ్య పాత్ర

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



మార్వాడీలు మన ప్రాంతంలో వ్యాపారం చేసి ఇక్కడి ప్రజల పొట్టగొట్టకుండా చూడాలని అందరినీ ఐక్యమత్యంతో పోరాడే విధంగా అందరినీ ఒక్క చోట చేర్చి వారి అభివృద్ధికి కృషి చేసిన అంజన్ యాదవ్ పాత్ర ఎంతో ముఖ్యమైనదని యునియన్ అధ్యక్షుడు బోడ వెంకన్న అన్నారు.గురువారం ఆయన వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రైవేటు దుకాణాల యజమానులంలతా కలిసి ఆయనను ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దుకాణదారుల యునియన్ అధ్యక్షుడు బోడ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు అంజన్ కుమార్‌కు శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మర్రి యాదగిరి, బోయపల్లి శ్రవణ్ , పసునూరి శివరాం, లింగస్వామి, రవి, వీరబాబు, వంశీ, శంకర్, వెంకన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి: డీఈఓ

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కె.నారాయణరెడ్డి కోరారు. గురువారం బడిబాట కార్యక్రమాన్ని భువనగిరి మండలం అనాజీపురం ఉన్నత పాఠశాలలో ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులను కోరారు. 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ బడులలో కల్పిస్తున్న వసతులను, పథకాలను, నాణ్యమైన విద్యను గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా అందజేసే డ్రెస్సులు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.నాగవర్ధన్ రెడ్డి, సీఎంఓ పెసరు లింగారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాయపురం ప్రీతి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కార్పొరేట్ విద్యకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

*నిడమనూరు, జూన్ 06, ప్రభాతవార్తః*






నిడమనూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో 2023- 24 సంవత్సరానికి గాను 10వ తరగతి పూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థినులు ప్రభుత్వం అందించే కార్పొరేట్ కాలేజీలో ఉచిత విద్య పథకానికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి రెండు సంవత్సరాల ఇంటర్ విద్య, ఎంసెట్, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత హాస్టల్ సౌకర్యం అందించనున్నారు. వీరిలో సపావత్ హారిక, సమ్రీన్‌లు హైదరాబాద్‌లోని శ్రీచైతన్య కళాశాలకు, ఇంద్రపల్లి శృతి, చిత్రం మానస నల్లగొండలోని గీతాంజలి కళాశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## బిల్లులు సకాలంలో చెల్లించాలి

-పాల సంఘం చైర్మన్

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నమాత్ పల్లి గ్రామంలో పాడి రైతులు గురువారం విజయ పాలసెంటర్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల సంఘం చైర్మన్ మాట్లాడుతూ.. విజయ పాల డైరీ వారు పాడి రైతులకు సరియైన సమయంలో బిల్లులు చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి పాడి రైతులను ప్రోత్సహించాలని అన్నారు. స్పందించకపోతే పెద్ద ఎత్తున్న రైతులం ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరించారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆయనను రఘునాథపురం పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్టలో స్వగృహం వద్ద కలిసి చేనేత శాలువాతో ఘనంగా సత్కరించిన వారిలో మాజీ సర్పంచ్, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడిపెల్లి శ్రావణ్ కుమార్, తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల నాగేష్ కుమార్, పద్మశాలి సంఘం నాయకులు రేగొండ వెంకటేష్, దూడెం కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ర్యాంకు సాధించిన బేగంపేట ఆణిముత్యం కీర్తి సాయి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సామాన్య కుటుంబానికి చెందిన ఒగ్గు కీర్తిసాయి ఏంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంక్ సాధించి ప్రత్యేక ఆకర్షణ నిలిచింది. ఒగ్గు కరుణాకర్ అనిత కుమార్తె అయిన కీర్తిసాయి ఏంతో శ్రమించచి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించింది. ఎంసెట్లో 2046 ర్యాంక్, నీట్‌లో 554 మార్కులు సాధించి ఆందరి ప్రశంసలు పొందింది. పేద సామాన్య కుటుంబంలో జన్మించిన ఆమె తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సరస్వతి పుత్రికగా నిరుపించుకుంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని తన లక్ష్యాన్ని సాధించి కీర్తిసాయి సొంత గ్రామమైన బేగంపేటకు, రాజాపేట మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. రాజాపేట మండల సీపీఐ కార్యదర్శి చిగుర్ల లింగం, అన్ని పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి

*చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త:*

బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తల్లిదండ్రులను కోరారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరిని తప్పని సరిగా బడికి పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులతోపాటు దుస్తులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, మెరుగైన విద్యాభోదన అందుతాయన్నారు. మంచి విద్యార్హతలున్న ప్రభుత్వ పాఠశాలల్తోని ఉపాధ్యాయులు మంచి విద్యాభోదన అందించటం ద్వారానే పదవ తరగతిలో మంచి ఫలితాలను



విద్యార్థులు సాధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కొండకింది అంజిరెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు దుబ్బ పద్మకుమారస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ బుస్సు అంజమ్మ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకట్‌రెడ్డి, ఉపాద్యాయులు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపిని విమర్శించడం తగదు

*చిట్యాల రూరల్, జూన్ 06, ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీ బిసిలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు చట్టసభల్లో పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన పార్టీని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించడం తగదని నల్లగొండ జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి పెద్దగోని అంజన్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ బిసిలకు చట్టసభల్లో పోటీచేసే అవకాశం ఇవ్వడంతో పాటు, గెలిచే స్థానాలను కేటాయించి ముగ్గురిని ఎంపిలుగా గెలిపించిన బిజెపిని విమర్శించే అర్హత



జాజుల శ్రీనివాస్‌గౌడ్‌కు లేదన్నారు. బిసి సంఘాల నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కడ బిసి అభ్యర్థులకు మద్దతు ఇచ్చాడో చెప్పాలని ఆయన డిమాండ్‌చేశారు. చట్ట సభల్లోకి బిసిలు వెళ్ళేందుకుగాను అవకాశం కల్పించిన పార్టీకి మద్దతునిచ్చిన శ్రీనివాస్‌గౌడ్ ఇకపై బిజెపీ పార్టీపై అనవసర విమర్శలు చేయటం తగదని ఆయన ఒక ప్రకటనలో హెచ్చరించారు.




## పభుత్వ పాఠశాల విద్యార్థులకు ఐఐటి కోచింగ్

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గత నెల రోజులుగా రిటైర్డ్ హెడ్‌మాస్టర్ బ్రహ్మచారి సహకారంతో గణిత బోధకులు మాధవ్ సార్ అద్భుతంగా ఐఐటి మ్యాథెమెటిక్స్ సబ్జెక్టులో కోచింగ్ ఇచ్చి వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా అవసరమైన మెలకువలను నేర్పించి వారిని రానున్న పదవ తరగతి పరీక్షలతో పాటు భవిష్యత్తులో మరిన్ని ప్రవేశ పరీక్షలను ధటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన మెలకువలను నేర్పించారు.కాగా కోచింగ్‌లో చివరి రోజైన గురువారం ముగింపు సందర్భంగా కృష్ణవేణి విద్యాసంస్థల ప్రిన్సిపల్ చెన్నయ్య గౌడ్, పాఠశాల పూర్వ విద్యార్థి స్వాన్ సభ్యుడు దామర ఉదయ్ కుమార్‌లు విద్యార్థులకు ఇన్స్పిరేషన్ , ఎన్విరాన్‌మెంట్, ఎథిక్స్ ఆండ్ వాల్యూస్ గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమానికి సహకరించిన రిటైర్డ్ హెడ్మాస్టర్ బ్రహ్మచారి మరియు నెల రోజులు తరగతులు బోధించిన మాధవ్‌లను , కోఆర్డినేటర్ సత్యనారాయణలను స్వాన్ సభ్యుడు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపిని ఆదరించిన ప్రజలకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఓటర్లు అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సరిసమానంగా బిజెపికి 12000 ఓట్లతో ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు భారతీయ జనతాపార్టీ రాష్ట్ర యువమోర్చా మాజి కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి అన్నారు.గురువారం మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 15 గ్రామ పంచాయితీలలో బిజెపి సమర్థించే అభ్యర్థులను సర్పంచులుగా ప్రజలే గెలిపిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్, జిల్లా నాయకులు శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు పనస ఉపేందర్ , పుల్ల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాప్రాణాలు కాపాడండి

*నార్కట్‌పల్లి, జూన్ 6 ప్రభాతవార్త*



గ్రామాలలో అతివేగంగా నడుపుతున్న టిప్పర్ల బారి నుండి మా ప్రాణాలు కాపాడాలంటూ మాల మహానాడు జిల్లా అధ్యఓడుడు అల్లె పరమేశ్, ఉపాధ్యక్షుడు సంద సురేందర్‌లు జిల్లా రవాణా శాఖ అధికారులకు విన్నపం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు మరియు ఇరత పనులకు గాను మట్టిని తరలించడానికి ఉపయోగించే టిప్పర్లు గ్రామాలలో అతి వేగంగా నడుపుతుండటంతో ప్రజలు తమ ప్రాణాలను అరిచేతిలో పట్టుకుని రోడ్డుపైకి రావలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు.ఈ మధ్యే టిప్పర్ ఢీకొట్టడం వల్ల బైక్ ఢీకొట్టగా ఆ వ్యక్తికి తీవ్రమైన గాయాలు కావడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు.అనుమతులు లేకుండా తిరిగే టిప్పర్‌లపై చర్యలు తీసుకోవాలని వాటిని వెంటనే సీజ్ చేయాలని ఆయన కోరారు.

## యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*నకిరేకల్, జూన్ 6, ప్రభాతవార్త :*



భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందిన సందర్భంగా మరియు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ అందజేత

*చిట్యాల, జూన్ 6, ప్రభాతవార్త:*



రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షులు గుండెబోయిన సైదులు అధ్యక్షతన స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌కు న్యూ క్లబ్ డెవలప్‌మెంట్ జోన్ టు చైర్మన్ డాక్టర్ వేంపల్లి బుచ్చిరెడ్డి సహకారంతో వీల్ చైర్ డాక్టర్ అహ్మద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ చిట్యాల అధ్యక్షుడు సైదులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమంలో క్లబ్ తరపున చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీశైలం, కంభంపాటి నరసింహ, గాలి యాదగిరి, ఏనుగు రవీందర్‌రెడ్డి, గుండెబోయిన శివ, సాయి స్థానిక హాస్పిటల్ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిని కాటయ్యగౌడ్ మృతి గౌడ సంఘానికి తీరని లోటు


### – గౌడ సంఘం అధ్యక్షులు గుండగోని జంగయ్య గౌడ్



**నకిరేకల్, జూన్ 6, ప్రభాతవార్త :** నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం సభ్యుడు బాధిని కాటయ్య గౌడ్ గురువారం మరణించారు. శుక్రవారం ఉదయం నోముల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాటయ్య గౌడ్ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు గుండగోని జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు కొప్పు వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి రాచకొండ హుస్సేన్, గౌడ సంఘం పెద్దలు బాధని వెంకటరమణ గౌడ, బాదిని యాదయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు దిడుగాల సైదులు, ఎరుకల రాజు రాచకొండ ముత్యాలు నర్సింగ్ సైదులు కుక్కల నాగరాజు, భూపతి సైదులు, ఎల్లమ్మ కంటి రాములు, రాచకొండ పాపులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విప్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దైద రవీందర్

*నకిరేకల్, జూన్ 6, ప్రభాతవార్త :*



ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐటయ్య తెలంగాణ, రాష్ట్ర విప్ జన్మదిన సందర్భంగా వారి సగృహంలో కలిసి వారికి శాలువా కప్పి పూలబుకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు చీఫ్ సూపర్డెంట్లు మరియు బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణా కార్యక్రమం




నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి: జూన్ 9న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో చీఫ్ సూపరెడెంట్లకు మరియు బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు నల్లగొండ జిల్లాలో మొత్తం 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా నుండి 16899 మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలను రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు పటిష్ట భద్రత ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు ఎలాంటి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు క్యాలిక్యులేటర్లు, పెన్ డ్రైవ్లు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, లాగ్ టేబుల్స్, వాలెట్లు, హ్యాండ్ బ్యాగ్‌లు, రైటింగ్ ప్యాడ్, అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు అభ్యర్థులు పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళకూడదని, పరీక్ష కేంద్రం వదిలి వెళ్ళే ముందు తప్పనిసరిగా ఓఎంఆర్ ఆన్సర్ సీట్లను అప్పగించి వెళ్ళాలని తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రంలో ఉదయం 9.30 గంటల నుండి అభ్యర్థుల బయోమెట్రిక్ వేయని, ఓఎంఆర్ ఆన్సర్ సీటును అప్పగించిన అభ్యర్థుల ఓఎంఆర్‌ల ఆన్సర్ మూల్యాంకనం చేయడం జరగదని అన్నారు. అలాగే పరీక్ష రాసే అభ్యర్థులు మెహంది ధరించవద్దని, అలాగే తాత్కాలిక టాటూస్, అభ్యంతరకరమైన మెటీరియల్‌ను ధరించడం వంటివి చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డీఎస్పీ రమేష్, రిజనల్ కో ఆర్డినేటర్ ఉపేందర్ చీఫ్ సూపరెడెంట్లు, బయో మెట్రిక్ ఇన్విజిలేటర్లు మరియు ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల, విత్తనాల కొరతను లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే




భువనగిరి ప్రభాతవార్త: రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం ఆమె రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-1 పరీక్షల నిర్వహణ, విత్తనాలు, ఎరువుల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సుల అందజేత కార్యక్రమాలను సమీక్షించారు. రైతులందరికీ విత్తనాలు, ఎరువులు సకాలంలో ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని, పోలీసు, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించాలని, కంట్రోల్ రూముల ఏర్పాటుతో నిఘా పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. విత్తన డీలర్ల రిజిష్టర్లను తనిఖీ చేయాలని, ప్రతి రోజూ డీలర్ల నుండి రిపోర్టులు పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పున: ప్రారంభం సందర్భంగా జూన్ 11 లోగా విద్యార్థులకు అందించే డ్రెస్సులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే విత్తనాలు, ఎరువుల గురించి వివరిస్తూ జిల్లాలో ఇప్పటి వరకు 78,345 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అమ్మడం జరిగిందని, ఇంకా 66,858 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అందుబాటులో ఉన్నాయని, అలాగే ఎరువులకు సంబంధించి 14,117 మెటిక్ టన్నుల యూరియా, 829 మెటిక్ టన్నుల డీఏపి, 4160 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 375 మెటిక్ టన్నుల పొటాష్, 186 మెట్రిక్ టన్నుల సూపర్ఫాస్ఫేట్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పంచాయతీ అధికారి సునంద, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పనుల్లో బిజీ బిజీగా ఉన్న రైతాంగం



తాము కోరిన పత్తి విత్తనాలు రాలేదంటున్న పలువురు రైతులు

ఇంకా దుకాణాల్లోకి రాని యుఎస్ 7067 పత్తి విత్తనాలు

రైతులు కోరే విత్తనాలు వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న రైతులు

తిరుమలగిరి, జూన్ 6, ప్రభాతవార్త : రోహిణి కార్తె ఆరంభం నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన సరియైన వర్షాలు లేక రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గత పక్షం రోజుల క్రితం ఒకటి రెండు భారీ వర్షాలు కురుసిన తిరిగి మళ్లీ వర్షాలు రాకపోవడంతో దుక్కులు దున్ని విత్తనాలు విత్తడానికి సిద్ధంగా ఉన్న రైతులకు తీవ్ర నిరాశ ఎదురయింది. కాగా తుంగతుర్తి నియోజకవర్గంలో వర్షం కురియడంతో రైతులను ఆనందం వెల్లి విరిసింది. ఇప్పటిదాకా వర్షం కోసం ఎదురు చూస్తూ ఉన్న రైతులకు కురిసిన వర్షం సంతోష్పన్నిచ్చింది రైతులు తమ తమ వ్యవసాయ పొలాల్లో బిజీబిజీగా కనిపించారు. కొంతమంది రైతులు ఇప్పటికే సిద్ధం చేసుకున్న దుక్కులలో పతినత విత్తనాలు విత్తడం కనిపించింది. మరి కొంతమంది రైతులు దుక్కులలో పత్తి విత్తనాలు విత్తడానికి అచునచలు తోలుకుంటున్నారు. మరి కొంతమంది రైతులు దక్కులలో పత్తి విత్తనాలు విత్తదానికి అచ్చులు తోలుకుంటున్నారు. మరి కొంతమంది రైతులు దుక్కులలో పత్తి విత్తనాలు విత్తడానికి అచ్చులు తోలుకుంటున్నారు. మరి కొంతమంది రైతులు విత్తనాలు విత్తడానికి దుక్కులు సిద్ధం చేసుకుంటున్నారు. ఎక్కడ చూసినా రైతులు వ్యవసాయ పొలాల్లోనే బిజీబిజీగా కనిపిస్తున్నారు. నిన్న మొన్నటి వరకు పత్తి విత్తనాలు కొనాలా వద్దా అని సందేహంలో ఉన్న రైతులు వర్షం కురియడంతో విత్తన దుకాణాల బాట పట్టారు. రైతులు కావాలనుకుంటున్న యూఎస్ 7067 రకం పత్తి విత్తనాలు నేటికీ దుకాణాలలో రాకపోవడం గమనార్హం. ఇదేమిటని రైతులు దుకాణదారులను ప్రశ్నిస్తే ఆ విత్తనాలు రావడం లేదని వేరే విత్తనాలు ఉన్నాయి. తీసుకెళ్లాలని సూచిస్తున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. మరియు రైతులు కోరిన విత్తనాలు ఎందుకు రావడం లేదు సంబంధిత శాఖ అధికారులు విత్తన దుకాణదారులు చెప్పాల్సి ఉంది. రైతులకు అవసరం లేని విత్తనాలు ఉన్నాయని చెబుతూ వాటిని తీసుకెళ్లాలని దుకాణదారులు సూచిస్తున్నారు. రైతును తెలుపుతున్నారు. కొంతమంది తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు తిరుమలగిరి తుంగతుర్తి నాగారం మోత్కూర్ శాలిగౌరరం మోత్కూర్ నూతనకల్ మద్దిరాల ఇక్కడ ప్రాంత రైతులు గుంటూరుకు వెళ్లి విత్తనాలు తెచ్చుకోవడం మరికొంతమంది ఇతర ప్రాంతాల్లో విత్తనాలు తెచ్చుకుంటున్నట్లు సమాచారం. మరి ఈ మండలాలలో ఉన్న విత్తన దుకాణాలు రైతులకు కావలసిన విత్తనాలు ఎందుకు సరఫరా చేయడం లేదు రైతులకు అర్థం కావడం లేదని పలువురు వాపోతున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ మండలంలోని విత్తన వ్యాపారులు రైతులు కోరిన విత్తనాలు తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదా? లేక విత్తనాలు తెచ్చిన లోపాయగారిగా అమ్ముకాలు చేస్తున్నారా? అనేది ప్రశ్నగా మిగిలింది. పత్తి విత్తనాలు విత్తడానికి ఈ వారం రోజులు ముఖ్యమైనదిగా చెబుతు విత్తనాలు విత్తే అదను పోయిన తర్వాత విత్తనాలు వచ్చినవిత్తనాలు వచ్చిన లాభం లేదని రైతులంటున్నారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే రైతుల కోరే విత్తనాలు తెప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ నియోజకవర్గ రైతులు కోరుతున్నారు.




## చెరువును తలపిస్తున్న రోడ్లు

...ప్రమాదాలకు నిలయం,ప్రయాణికులకు తప్పని తిప్పలు



చండూరు,6జూన్,ప్రభాతవార్త: వర్షాకాలం ప్రారంభంతోపాటే వాహనదారులకు ప్రయాణ తిప్పలు మొదలయ్యాయి.వర్షం వచ్చిందంటూ చండూరు మున్సిపాలిటీలోని రహదారి వెంబడి వర్షం నీరు నిలిచి చెరువును తలపిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారుతుంది.కస్తూరిబా పాఠశాలముందు రోడ్డుపై నీరు ఎక్కువగా ఎత్తుల్తో నిలిచిపోవడంతో వాహనదారులు ఇతర మార్గాల ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన డ్రైనేజీ పనులు అసంపూర్తిగా వదిలేశారు. డ్రైనేజీలో నిలిచిన మురుగునీరుతో వచ్చే దుర్గంధం ,దోమలతో ప్రజలు ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనికి తోడు ఎగువ నుంచి వచ్చిన వర్షపు నీరు ఎటూ పోలేక రోడ్డుపైనే ఎక్కువ మొత్తంలో నిలిచి పోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ప్రధాన రహదారి కావడంతో రోజు వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి.వర్షాకాలం ప్రారంభంలోనే ఇలా ఉంటే ముందుముందు ఇంకా ఎంత ఇబ్బంది పడాలో అని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపనులు నత్తనడకన సాగుతుండటం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని,అప్పటిలోగా వర్షం నీరు పోవడానికి తాత్కాలిక చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వామ్మో గ్రామాలలో కరెంటు కోత



మర్రిగూడ,6జూన్,(ప్రభాతవార్త):
మర్రిగూడ మండలంలో 24 గంటలు సరఫరా చేయడంలో ట్రాన్స్‌కో అధికారులు సిబ్బంది పూర్తిగా విఫలం అయ్యారు. ఒక్కరోజులో కనీసం ఒక గ్రామానికి 12 నుంచి 18 సార్లు కరెంటును నిలిపివేయడంతో విద్యుత్ అధికారులకు హస్తవాసిగా మారింది.గత ప్రభుత్వ హయాంలో ఒక్క నిముషం కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించని ఈ అధికారులు ,సిబ్బంది కాంగ్రెస్ హయాంలో గంటకు ఒకసారి వంతున పలు గ్రామాలలో అంతరాయం కలగజేయడంలో విద్యుత్ ఉన్నతాధికారుల, ఆధికారుల ఆంతర్యం ఏమిటోనని మండల ప్రజలు వాపోతున్నారు కరెంటు ఎందుకు పోతుందని ప్రశ్నించకూడదు.ఫోన్ చేయకూడదు,విద్యుత్ స్థంభాలు ఇన్సులేటర్లు వైర్లు ఉన్నతాధికారుల నుండి మాకు సరఫరా అవుతలేనందున ఇలాంటి దుస్థితి ఏర్పడుతుందని సిబ్బంది వినియోగదారులను తోసిపుచ్చి నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రస్తుతత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు సవాల్‌గా మారింది.పలు గ్రామాలలో వర్షం వచ్చినా గాలి దుమారం వచ్చినా విద్యుత్ సరఫరాలో గంటకు ఒకమారు చొప్పున అంతరాయం కలగక తప్పదు. ఇదేమిటని ఒక వినియోగదారుడు ప్రశ్నించినట్లయితే విరుచుకుపడటం మర్రిగూడెం మండల విద్యుత్ అధికారులు, కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం గత మూడు నాలుగు నెలలుగా ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ చోద్యం చూస్తున్నారు.అందువల్ల తక్షణమే మర్రిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలుగకుండా నియంత్రించాల్సిన అవసరం స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జిల్లా విద్యుత్ అధికారులను ఆదేశించాల్సిన అవసరం ఉందని ఆయా గ్రామాల రైతులు,వినియోగదారులు కోరుతున్నారు.

# మంచి గుణమున్న పంచాయతీ కార్యదర్శి

..దిక్కుతోచని స్థితిలోల ఉన్న వృద్దురాలిని చూసి చలించిన హృదయం

..ఆపదలో ఉన్న ఆదుకోవాలని స్నేహితులతో చర్చ

..అందరూ కలిసి రూ.10వేలు అందజేసిన వైనం

..కార్యదర్శి చందా నాగేంద్ర మానవత్వానికి ఫిదా అయిన గ్రామస్తులు



చింతపల్లి,6జూన్,(ప్రభాతవార్త):
దిక్కుతోచని స్థితిలో ఓ వృద్దురాలి జీవ విధానం చూసి గ్రామ పంచాయతీ కార్యదర్శి మనసు చలించిపోయింది.ఈ విషయాన్ని తన క్లాస్‌మేట్స్‌తో వాట్సప్ గ్రూపుల్లో చర్చించారు. మానవత్వంతో స్పందించిన మిత్రులు నగదును జమచేసి ఆమెకు రూ.10వేలు అందజేసి అండగా నిలిచిన ఘటన గురువారం చింతపల్లి మండలంలో వెలుగు చూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..చింతపల్లి మండలం తీర్మాలపురం గ్రామానికి చెందిన చెట్టిపల్లి ముత్తమ్మ అనే వృద్దురాలికి ఒక్కతే కూతురు ఆమెకు 20 ఏళ్ల క్రితం వివాహం చేసింది.బిడ్డ పెళ్లయిన కొన్నాళ్లకే భర్త అనారోగ్యంతో మరణించాడు.అప్పటినుండి కూలీనాలీ చేస్తూ భర్త కట్టిన తాటాకుల పూరి గుడిసెలో ఒంటరిగా జీవిస్తుంది. ఈ మద్య కురిసిన అకాల వర్షాలకు ఆ పూరి గుడిసె శిథిలావస్థకు చేరుకుని ఉండటానికి వీలు లేకుండా పోయింది. పని చేయడానికి శరీరం సహకరించక,ఉండటానికి ఇల్లులేక ,తినడానికి తిండి లేక వృద్ధాప్యంలో కొట్టుమిట్టాడుతూ దుర్భర జీవితం సాగిస్తున్న ముత్తమ్మను చూసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి చందా నాగేంద్ర మానవత్వాన్ని ప్రదర్శించారు ఆమె పరిస్థితిని అడిగి , వచ్చే పెన్షన్ డబ్బులు అనారోగ్య సమస్యలకే చాలడంలేదని తెలుసుకుని చలించారు.కూడు,గూడు గుడ్డలేని ఆ వృద్దురాలిని చూసి ఏదో ఒక సాయం చేయాలని తన 10వ తరగతి స్నేహితులకు ఈ సమస్యపై వాట్సప్ ద్వారా సమాచారం అందించగా, అందరూ కలిసి రూ.10వేలు జమ చేసి గురువారం రెండు వేలతో సామాగ్రి ,రూ.5 వేల నగదును చింతపల్లి ఎంపిడివో సుజాత చేతులమీదుగా వృద్దురాలికి అందించారు.దీంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి చందా నాగేంద్రను అభినందించారు.వృద్ధురాలి ఇల్లు వర్షానికి దెబ్బతినడంతో ఇంట్లో పడుకునే పరిస్థితికూడా లేదు.ఉండటానికి చిన్న పూరి గుడిసె నిర్మాణానికి సహాయం కోసం ఎదురు చూస్తుందని ఎవరైనా మనసున్న మారాజులు సాయం చేయాలని కోరారు.

## బడిబాట కార్యక్రమం ప్రారంభం

...బ్రోచర్ ఆవిష్కరించిన సమైక్య అధ్యక్షురాలు ఇందిర

నాంపల్లి,6జూన్,(ప్రభాతవార్త):



నాంపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గురువారం అమ్మఒడి ఆదర్శ పాఠశాల చైర్మన్ ,మండల సమైక్య అధ్యక్షురాలు జి.ఇందిర ప్రారంభించారు. అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఉచిత యూనిఫాం,మధ్యాహ్నభోజనం ,వారంలో మూడు రోజులు గుడ్లు, రాగిజావ,అందించడం జరుగుతుందని తెలిపారు.క్రీడా శిక్షణలు,విశాలమైన తరగతి గదులు, ఆటస్థలాలు ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు సంజీవరావు, ఉపాద్యాయులు,కమిటి మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల దుస్థితి అగమ్యగోచరం

మర్రిగూడ,6జూన్,(ప్రభాతవార్త):
మర్రిగూడ మండలంలో కుగ్రామాలను కలుపుతూ అంతర్గత రోడ్ల దుస్థితి చినుకు పడితే ఆగమ్యగోచరంగా తయారైంది.శివన్నగూడెం నుండి ఇందుర్తి,కొట్టాల,నామాపురం వరకు గల రోడ్డు పరిస్థితి ప్రభుత్వాలు ఎన్ని మారినా రోడ్ల పరిస్థితి కడు దయనీయంగా మారింది. వాహన చోదకులు, పాదాచారులు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం రాకముందే ఈ రోడ్లలో చినుకు పడిన వెంటనే గుంతలమయంగా ఉన్న గుంతలలో నీరు నిలిచి ప్రమాద భరితంగా మారింది.రాత్రివేళల్లో ప్రయాణం చాలెంజింగ్‌గా మారి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్లపై ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది.ఆర్అండ్ బి అధికారులు నిద్రమత్తు వదిలి తక్షణమే మరమత్తులు చేపట్టి వాహన చోదకులనకు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.



## మునుగోడు వార్త



## నిలిచిన వర్షపు నీరు, తాత్కాలిక పనులు చేపట్టిన

...మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న



**చండూరు,6జూన్,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి చండూరు పట్టణ ప్రధాన రహదారి చండూరు టూ మాల్, కస్తూరిబా పాఠశాల వద్ద రోడ్డు చెరువును తలపిస్తూ అధికారుల ,కాంట్రాక్టుల నిర్లక్ష్యంతో ఆరు నెలలుగా ఆగిన డ్రైనేజ్ ,రోడ్డు విస్తరణ పనులవల్ల మున్సిపాలిటీ రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయి.దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో స్పందించిన మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న గురువారం డ్రిల్లింగ్ మిషన్‌లు,జెసిబిల సహాయంతో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు పోయేలా తాత్కాలికంగా పనులు చేయించారు. వారి వెంట కౌన్సిలర్ కొండ్రెడ్డి యాదయ్య మున్సిపాల్ కమీషనర్ వెంకట మణికరణ్,కోఆప్షన్ సభ్యులు రావిరాల నగేష్,తదితరులు ఉన్నారు.

## పొంగిపొర్లుతున్న వాగులు

..ఆనందంలో రైతులు

చండూరు,6జూన్,(ప్రభాతవార్త):



చండూరులో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి చండూరువాగుతోపాటు నాంపల్లి, మర్రిగూడ మండలాల్లో లెంకలపల్లి, దోనిపాముల, చండూరు, పడమటితాళ్ల ,రేగట్ట వారుగుల పొంగి పొర్లుతున్నాయి.వర్షాకాలం మొదటనే వాగులు నిండటంతో రైతుల ఆనందానికి హద్దులు లేకపోయాయి, మండలంలోని చెరువులు కూడా నిండాయి, రోహిణి కార్తెలో మూడుసార్లు భారీ వర్షం కురవడంతో రైతులు దుక్కులు దున్ని అచ్చులు తోలి పత్తి విత్తనాలు నాటారు. ఈ కార్తిలో వర్షాలు బాగా పడటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఎండాకాలంలో భూగర్భ జలాలు వర్షాలు లేక అడుగంటిపోయి బోర్లు ఎండిపోయి వరిచేలు పండక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. ఈ కార్తిలో వర్షాలు పడటంతో చెరువులు నిండి వాగులు పొంగి రావడంతో రైతులు భూగర్భజలాలు పెరుగుతాయని బోర్లు పోస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## బడిబాట ప్రారంభం

**గుర్రంపోడ్, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాల్వాయిలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులచే బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటి, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాలొన్నారు.



## బడిబాటకు సిద్ధమైన బకాల్‌వాడీ

మిర్యాలగూడ, జూన్ 6 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్‌సార్ బడిబాటలో భాగంగా అమ్మ అదర్శ పాఠశాల కమిటి (ఏపిపిసి) అధ్యక్షురాలుటి.అంజమ్మ నేతృత్వంలో బడిబయట ఉన్న పిల్లల్ని బకాల్‌వాడ పాఠశాలలో చేర్పించడం కోసం ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు.ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాలలో సాధించినటువంటి అత్యున్నత ఫలితాల గురించి చర్చిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లి ఎక్కువ మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు ఓ ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగానే రేపటి నుండి మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లో పట్టణంలో అరు బృందాలుగా ఉపాధ్యాయునిఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారంలో పాల్గొనున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ బకాల్‌వాడ పాఠశాలలో మెరుగైన విద్యను ఉచితంగా పొందాలని, ఉచిత పుస్తకాలు,డ్రెస్సులు, మధ్యాహ్నాభోజనంతో పాటు లైబ్రరీ



ఇతర వనరులు వసతులు ఉన్న పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించడం ద్వారా అత్యధిక స్కాలర్‌షిప్‌లు, కార్పొరేట్ రెసిడెన్షియల్‌ట్రిబుల్ ఐటి, సిఓఈ, పాలిసెట్ సీట్లను పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రెడ్డి, నాగరాణి, అనిల్‌కుమార్, పద్మజ,పద్మావతి, ప్రభాకర్, పిడి సైదులు, భగవాన్, మధుసూదన్, వెంకటేశం, రహీం, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిరివెన్నెలసాయిని అదర్శంగా తీసుకోవాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, జూన్ 6 (ప్రభాతవార్త)

మెడికల్ సీట్లు కేటాయించడం కోసం జరిగిన నీట్ పరీక్షలో గిరిజన విద్యార్థిని భూక్యా సిరివెన్నెలసాయి జాతీయస్థాయిలోగిరిజన కేటగిరిలో 18వ ర్యాంక్ సాధించడం అభినందనీయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. గురువారం బంజారా ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఇంటికి వెళ్లి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగాహజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని కష్టపడి చదివి ర్యాంక్ సాధించి మిర్యాలగూడకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావడంహర్షనీయమన్నారు. సిరివెన్నెలసాయి గొప్ప ఉన్నత విద్యనభ్యసించి మంచి డాక్టర్‌గా స్థిరపడి నలుగురికి సేవ చేయాలన్నారు. ప్రతి ఒక్కరుఅమెను అదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థినికి స్వీటు తినిపించి శాలువాతో సన్మానించి స్టేత్‌స్కోప్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి,



ఉద్యోగుల సంఘం నాయకులు మాలోతు దశరథనాయక్, మక్లనాయక్, శంకర్‌నాయక్, కౌన్సిలర్లు రవినాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్‌నాయకులు నాగునాయక్, సిద్దునాయక్, హరినాయక్, సైదానాయక్, కృష్ణకాంత్, చీనునాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటమిలను సహజంగా తీసుకోవాలి

త్రిపురారం,6జూన్,(ప్రభాతవార్త):

క్రీడాకారులు క్రీడలను సహజంగా తీసుకోవాలని ఏఎంసి మాజి చైర్మన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి అన్నారు.మండలంలోని అంజనాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పాల్తి తండాలో జవహర్ యువసేన ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 5వరకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ క్రీడల ముగింపులో భాగంగా విజేతలకు మాజి ఎంపిటిసిలు కొడావత్ గోపాల్,ఉమ్మడి శకుంతలమ్మలతో కలిసి బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహికులైన క్రీడాకారులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న క్రీడలను క్రీడా స్పూర్తితో వ్యవహరించాలన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని, గెలుపు మరింత బాధ్యతలను పెంచుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. మొదటి బహుమతి రూ.20,116 షీల్డ్ తిర్య గ్రామమైన పాల్తితండా జట్టు,ద్వితీయ బహుమతి రూ.15,116షీల్డ్ ,తృతీయ



బహుమతి గణేష్‌పాడు తండా జట్టు రూ.8,116 షీల్డ్‌లను అందజేశారు.ఈ సందర్భందా ఆర్గనైజేషన్ కమిటి సభ్యులు గణేష్‌బాబు,దత్తు,అంజి,సునీల్, భిక్షు, చందు,సంతోష్,శివ,అఖిల్‌లు పూలమాలలు,శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు బుర్రి వెంకయ్య,మడుపు కొండలు,తదితరులు ఉన్నారు.

## ప్రతాపరెడ్డికి ఘన నివాళి

త్రిపురారం,6జూన్,(ప్రభాతవార్త):

మండలంలోని కొణతాలపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ ప్రతాపరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం సీఎల్పీ మాజి నేత కుందూరు జానారెడ్డి ఆయన మృతదేహాన్ని సం దర్శి ంచి ఘనంగా నివాళ ులర్పించి కు టుంబ సభులను ఓ దార్చారు.ఈ సందర్భంగా ఆయ న మా ట్లాడుతూ ప్రతాపరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని,వారి కుటుంబానికి అండగా ఉంటా మ న్నారు.ఆయన వెంట టిపిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దూనావత్ బాస్కర్ నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,ఎంపిపి గౌరవ సలహాదారు అనుమలు శ్రీనివాస్‌రెడ్డి,ఏఎంసి మాజి చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి, నాయకులు అనుముల అనంతరెడ్డి మార్తి భరత్‌రెడ్డి, రాంచంద్రయ్య, పాక్స్ మాజి చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నగేష్ యాదవ్, ఉన్నారు.



### ధ్వంసమైన కోళ్లఫారం పరిశీలన:

ఇటీవల వీచిన ఈదురు గాలులు,కురిసిన అకాల వర్షాలతో దుగ్గెపల్లి శివారులో ధ్వంసం అయి కోళ్లఫారం పెద్దను సీఎల్పీ మాజి నేత కుందూరు జానారెడ్డి పరిశీలించారు. బాధి తుడు వీరమల్ల రాజబ హదూర్ గౌడ్‌ను ఘటన వివం ాలను అడిగి తెలు సుకున్నారు. స్వయం ఉపాధికొరకు ఏర్పాటు చేసుకున్న కోళ్లఫారంలు ధ్వంసం కావడంతో తీవ్రంగా నష్టపోయాయమని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కోరారు.

## మిర్యాలగూడ వార్త

## తక్షణమే అశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతమ్‌రెడ్డి

మిర్యాలగూడ, జూన్ 6 (ప్రభాతవార్త)



పెండింగ్‌లో ఉన్న అశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. గురువారం సిఐటియు అధ్వర్యంలో స్థానిక పిహెచ్‌సెంటర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత, ప్రస్తుతప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అశావర్కర్లకు కనీస వేతనం రూ.18వేల ఇవ్వాలని, ప్రతినెలరెండో తేదిన పారితోషకం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అశావర్కర్లకు 50లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రిటైర్డ్‌మెంట్‌బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులుబంటు రామారావు, అశావర్కర్లు పద్మ, కవిత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,6జూన్,(ప్రభాతవార్త):



మండల కేంద్రానికి చెందిన సుంకరబోయిన సోమయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎంపిపి గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,దానావత్ బాస్కర్ నాయక్‌లు గురువారం పరామర్శించారు.మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి సోమయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.వారి వెంట పండు, చింతకాయల యాదయ్య,తదితరులు ఉన్నారు.

## బడి బాట కార్యక్రమం ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 6 (ప్రభాతవార్త)

2024-25 విద్యాసంవత్సరంలో భాగంగా హుజూర్‌నగర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడి బాట కార్యక్రమ ప్రారంబించారు.ఈ సందర్భంగా పట్టణంలోని 5వ వార్డులో సుందరయ్యనగర్, ముదిరాజ్ బజార్‌లో ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదం డ్రులను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలోనే శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలతోపాటు చక్కని మధ్యాహ్న భోజన వసతి, పక్కా తరగతి గదులు వంటి సౌకర్యాలు ఉంటాయని తెలియజేసి విద్యార్థుల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాతరాజు శ్రీనివాస్, కె.వెంకటేశ్వర్లు, అస్మాముబిన్, కె.శేషగిరి, పి.శైలజ, జె.ప్రసాద్, అర్.అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలు

### డిఈవో అశోక్

పెన్‌పహాడ్,6జూన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల విజ్ఞానానికి నిలయాలని సూర్యాపేట డిఈవో అశోక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జమాల్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన బడి బాట సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు,మినరల్ వాటర్,మధ్యాహ్నభోజనం తదితర సౌకర్యాలు కల్పిండంతోపాటు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులకు సహకరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.ప్రైవేట్ పాఠశాలలను నమ్మి తమ డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు.ఈనెల19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం




జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశం కోసం వేచి ఉన్న విద్యార్థులకు అడ్మిన్లు అందించారు.ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ ఆసియా జబీన్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరేందర్,సుశీల,ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఉపేంద్ర,ధనలక్ష్మి,మల్లీశ్వరి,వెంకటేశ్వర్లు,భిక్షం,అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటి సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

పెన్‌పహాడ్,6జూన్,ప్రభాతవార్త:

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్‌రావు,జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్‌లు అన్నారు.గురువారం మండల పరిధిలోని చిన్నగారకుంట తండా ఆవాస గ్రామం పెద్ద గారకుంట తండా గ్రామంలో నాభిశిల ప్రతిష్టాపన జరిగి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పిజికెటి యూత్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,కార్యకర్తల సహకారంతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.గ్రామస్థాయి నుండి ఎదిగిన క్రీడాకారులే నేషనల్ స్థాయికి ఎదుగుతారన్నారు.ఈ క్రీడలను స్నేహభావంతో నిర్వహించుకోవాలని తెలిపారు.గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి,15వేలు,ద్వితీయ 10వేలు,తృతీయ 5వేలు,చతుర్థ బహుమతి 2వేల



5వందలు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి,నాయకులు బచ్చలకూరి సైదులు,సందీప్‌రాథోడ్,ధారావత్ నాగేష్, ధారావత్ సూర్యం, నరేష్,రాజు, వీరస్వామి,నిర్వాహకులు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మతు పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### -జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి పాఠశాలలు ప్రారంభం నాటికి పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఆదేశించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు మరిజనవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న ఎలక్ట్రిఫికేషన్ మరుగుదొడ్ల రిపేర్ త్రాగునీటి సౌకర్యం, తదితర పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేగవంతంగా పనులు చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఆవాస ప్రాంతంలో ఐదేళ్ళు నిండిన విద్యార్థులను గుర్తించి స్వయం సహాయక సంఘాల సహకారంతో ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల లోపు గృహాలు సందర్శించి ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలోనే విద్యా బోధన చేస్తున్నామని భరోసా కల్పించి నమోదు సంఖ్యను పెంచాలని కోరారు. ఆధునిక సౌకర్యాలతో పాఠశాలలు సౌకర్యవంతంగా ఉండాలని పరిసరాలు పర్యావరణంతో నిండి ఉండే విధంగా తీర్చిదిద్ది పాఠశాల ఆవరణంలో కిచెన్ గార్డెన్‌లను ఏర్పాటు చేసి సేంద్రీయ పద్ధతిలో కూరగాయలు పండించాలని



ఉపాధ్యాయులను ఆదేశించారు. జూన్ 12న పాఠశాల ప్రారంభం రోజు పండుగ వాతావరణంలో మామిడాకు తోరణాలు కట్టించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, తల్లుల కమిటీ, ఇతర గ్రామ పెద్దలను ఆహ్వానించి పెద్దల సమక్షంలో ఉచిత పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు, నోటు పుస్తకాలు విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు, విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులకు విద్యా హామీ ఇచ్చి నమోదు చేయించాలని కోరారు. ఐదవ తరగతి, ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను బదిలీ సర్టిఫికెట్లు  ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తిరుమల స్వామి, పంచాయతీ అధికారి సంగీత, మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, గ్రామ కార్యదర్శి షకీరా బేగం, ప్రధానోపాధ్యాయులు నన్నూరి వెంకటరెడ్డి, నదిరా తబసమ్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని వసంత కుమారి, మునగాల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ డిస్టిక్స్ స్కాడ్ ఆకస్మిక తనిఖీ

మోత్కూర్, ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్నల్ డిస్ట్రిక్ట్ స్కాడ్ వ్యవసాయ జిల్లా సంచాలకులు పద్మావతి ఆధ్వర్యంలో మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామలింగేశ్వర ఫెర్టిలైజర్స్ గ్రోమోర్ సెంటర్, శ్రీరామ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం తుర్కపల్లి, బొమ్మలరామారం వ్యవసాయ అధికారులతో పాటు మోత్కూర్ వ్యవసాయ అధికారి ఏవో స్వప్నతో కలిసి విత్తనాలు ఎరువులు షాపులను తనిఖీ చేసి షాప్ ఇన్వైస్లను స్టాక్ రిజిస్టర్‌లను విత్తనాల షాంపిల్స్ ను తనిఖీ చేశారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులు ఇవ్వాలని స్టాక్ రిజిస్టర్‌లను రోజువారిగా చూడాలని ప్రభుత్వం నిర్దేశించిన ధరల కన్నా ఎరువులు గాని విత్తనాలు గాని ఎక్కువ ధరలకు అమ్మినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు కూడా విత్తనాలు ఎరువులు తీసుకున్న షాపు వద్ద రసీదును పొందాలని కాలపరిమితి అయ్యేంతవరకు రసీదులను భద్రంగా దాచుకోవాలని వారు సూచించారు. విత్తనాల ఇన్వైసు లాట్ నెంబర్లను సరి చూసుకున్న తర్వాతనే రైతులకు విత్తనాలు అమ్మాలని వారు హెచ్చరించారు. ఈ తనిఖీలు తుర్కపల్లి బొమ్మలు రావడం వ్యవసాయ అధికారులు దుర్గేశ్వరి, పద్మ, దుకాణం, యజమానులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## సోమమ్మ కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ



పెన్‌పహాడ్,6జూన్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీరాములు తల్లి సోమమ్మ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో ఎంపిపి నెమ్మాది భిక్షం,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్, జిల్లా నాయకులు మామాడి అంజయ్య,మాజి మండలాధ్యక్షులు మిర్యాల వెంకన్నలు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని,,ఆమె లేని లోటు కుటుంబానికి తీరని లోటని అన్నారు.పరామర్శించినవారిలో నాయకులు ఎల్లమల జగన్,జుట్టుకొండ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ నాయకుల పరామర్శ:

మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీరాములు తల్లి సోమమ్మ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో గురువారం హాజరైన మాజి మార్కెట్ చైర్మన్,టిపిసిసి కార్యదర్శి తూముల భుజంగరావు, జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్నగౌడ్‌లు సోమమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ ఆనుభూతి తెలిపారు.ఆమె లేని లోటు కుటుంటానికి తీరనిదని అన్నారు.పరామర్శించినవారిలో మాజి జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, మాజి సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి,అనిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, చింతం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ యువత అధ్యక్షులు బచ్చలకూరి సైదులు, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షులు బచ్చలకూరి నరేష్,నాయకులు బచ్చలకూరి సైదులు, బచ్చలకూరి సుధీర్, బొల్లాకొండ వీరస్వామి, సందీప్‌రాథోడ్,దొంతగాని నరసయ్య, దరావత్ నాగేష్,తదితరులు ఉన్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండలం తక్కళ్ల పహాడ్ గ్రామంలో నిరుపేద చెరుకు సోమమ్మ అనారోగ్యంతో మరణించింది. ఆ కుటుంబానికి తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కట్టంగూరి మహేందర్ రెడ్డి, కట్టంగూరి సురేందర్ రెడ్డిలు మృతురాలు మనుమడు చెరుకు ఉపేందర్‌కు రూ.5116 అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీరుపారి మల్లయ్య, వజ్జే బిక్షమయ్య, చెరుకు జానయ్య పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద గురువారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 800 మందికి పైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజ్జం కృష్ణమూర్తి, మార్త జగదీశ్వర్, బుడమ్మ సత్యనారాయణ, పూసునాల సాయి, యువజన సంఘం మంల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుమార్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, పుల్లూరు శ్రీను, బెజుగం సంతోష్, బెజుగం చంద్రశేఖర్, బెజిగం సాయి, మాశెట్టి శ్రీనివాసులు, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. యాదగిరిగుట్టకు ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు రంగ సత్యం తల్లిదండ్రులు రంగ నరసయ్య వెంకటమ్మల జ్ఞాపకార్థం రూ.500 అన్నదాన ప్రసాదానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట నాయకులు నువ్వుల రమేష్, ఎలకంటి బాలేష, తడక వెంకటేశం, రంగసత్యం తదితరులు ఉన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం



సంతోషంగా ఉందని పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్ధం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేసన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్ధం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు. వచ్చేనెల అమావాస్య అన్నదానం బెజుగం అంజయ్య, శకుంతల జ్ఞాపకార్ధం వారి మూడవ కుమారుడు బెజుగం కృష్ణమూర్తి, పద్మజారాణిలు పూర్తి అన్నదానం నిర్వహిస్తున్నారు.

## విత్తన ఎరువుల దుకాణాల తనిఖీ

### -మండల వ్యవసాయ అధికారి సుబ్బూరు సుజాత

*మోటకొండూర్ ప్రభాతవార్త:*

మోటకొండూర్ విత్తన, ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిని సుబ్బూరి సుజాత తనిఖీ చేశారు. మండలంలో వానకాలం సీజన్ గాను మండల కేంద్రంతో పాటు మండలంలోని కాటపల్లి, మూతిరెడ్డిగూడెం గ్రామాలలో విత్తన, ఎరువుల దుకాణాలలో తనిఖీ నిర్వహించి స్టాక్, బిల్లు రికార్డులను తనిఖీ చచేశారు. అదేవిధంగా హెట్‌టీ లేదా లూస్ పత్తి విత్తనాలు అమ్మినచో ఆ దుకాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వానాకాలం సీజన్‌కి గాను వరి, పత్తి, కంది, పేసర విత్తనాలు సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, పూర్తిస్థాయిలో విత్తన విక్రయ బిల్లులను విత్తన డీలర్లు అందజేయాలని వారికి ఆదేశాలు ఇచ్చారు. రైతులు లైసెన్స్ ఉన్న డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి పంట కాలం పూర్తి అయ్యేవరకు బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అని రైతులకు మండల రైతులకు సూచించారు. వానాకాలం



సీజన్‌కు గ్రామ పచ్చి రొట్టె ఎరువుల అయినటువంటి జీలుగ-69 క్యాటీఎల్స్, జనుము-20 క్యాటీఎల్స్, మొత్తం 89 క్యాటిఎల్స్ 94 మంది రైతులకు అందజేయడం జరిగింది. పత్తి విత్తనాలు విత్తుకునే రైతులు సరిపడా తేమ అనగా 70ఎంఎం(3 సెంటీమీటర్) ఉన్నపుడు మాత్రమే పత్తి విత్తనాలు విత్తుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విత్తన డీలర్లు నగేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప తత్వాన్ని కించపరిస్తే ఊరుకోం

### తెలంగాణ అయ్యప్ప జేఏసీ

*భువనగిరి రూరల్/యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:*

తెలంగాణ అయ్యప్ప ఐక్యవేదిక ముఖ్య గురు స్వాములు గురువారం వైఎల్ఎన్ఎస్ వాసవి నిత్య అన్నదాన సత్రం సురేంద్రపురిలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి, రాధాకృష్ణ గురుస్వామి, ప్రేమ్ గాంధీ గురుస్వామి ఆధ్వర్యంలో వైఎల్ఎన్ఎస్ వాసవి సత్రం సురేంద్రపురి అధ్యక్షులు ఐతరాములు, కోశాధికారి చీల విజయ్ కుమార్ విశిష్ట అతిథులుగా ఎండెం శ్రీనివాస్ గురు స్వామి విచ్చేసి జ్యోతి ప్రజ్వాలనతో సమావేశాన్ని ప్రారంభించారు. భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. శబరిమలలో అయ్యప్ప స్వాములకు జరుగుతున్న ఇబ్బందులు, సమస్యలు, అదేవిధంగా అయ్యప్ప తత్వాన్నికించే పరిచే శక్తులపై పోరాటం చేయాలని తెలంగాణ అయ్యప్ప జేఏసీ ముక్తకంఠంతో నినదించారు. మాల వేసుకొని లక్షలాదిగా శబరిమలకు వెళ్తున్న అయ్యప్ప స్వాములకు కనీస వసతులు మంచినీరు. ఆహారము, వైద్య సదుపాయాలు అందడం లేవని, గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఎన్నో అవస్థలు పడుతున్న అయ్యప్ప స్వాములుపై దృష్టి సారించాలని, తెలంగాణ అధికార



యంత్రాంగాన్ని శబరిమలలో ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల నుండి వెళుతున్న భక్తులకు ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, కేరళ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బుక్స్‌ను అందజేసిన బొత్త రాములు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొత్త రాములు బుక్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలుగల వెంకటేశ్వర్లు, సాప కిష్టయ్య, ఆవుల వెంకటేశం, రామనబోయిన నగేష్, బర్ల అశోక్, ఓబీసీ అధ్యక్షులు జూపల్లి తిరుపతి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శ్యాగ బాలరాజు, యూత్ అధ్యక్షులు కలకుంట్ల శ్రీకాంత్ గౌడ్, యువ నాయకులు మాడిశెట్టి మహేందర్, కూకుట్ల ఐలేశ్, అనిల్, మాజీ వార్డు మెంబర్ బొత్తా దయానంద్, కుంభం వెంకటేష్, గంధమళ్ల యువకులు తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

## అనారోగ్య బాధితురాలికి మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందజేత

*మోత్కూర్, ప్రభాతవార్త:*



నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయాలు అందించడం అభినందనీయమని మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా, శ్రీ రామలింగేశ్వర ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్‌లు అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన ఆలకుంట్ల రాజేశ్వరి ఇటీవల అనారోగ్యం కారణంగా బాధపడుతు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మోత్కూర్ వాట్సప్ గ్రూప్ దాతల సహకారంతో అందించిన రూ.36,500 చెక్కును గురువారం బాధితురాలి భర్త రాజుకు వారి చేతుల మీదుగా స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ప్రతినిధులు దబ్బేటి సొంబాబు, కారుపోతుల వెంకన్న, కోమటి మచ్చగిరి, మెట్టు మంగేష్, మొరిగాల శ్రీను, మొగుల్లపల్లి సోమయ్య, ఎడ్ల శ్రీనివాస్, పులుసాని వెంకట్ రెడ్డి, తమ్మినేని శ్రీనివాస్ రావ్, కొనతం నరేందర్ రెడ్డి, జక్క మోహన్ రెడ్డి, చోల్లేటి నరేష్, నిమ్మల శ్రీనివాస్, శ్యామల ప్రకాష్ రెడ్డి, ఆలకుంట్ల సోమయ్య, గొలుసుల అవిలయ్య, మూల నరసింహ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బడిబాట కార్యక్రమం ప్రారంభం

*గుండాల ప్రభాతవార్త:*

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల పరిధిలోని పెద్ద పడిశాలలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంట మారయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండెం శ్రీనివాసరెడ్డిలు ప్రారంభించారు. బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపించడం మానుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు మధ్యాహ్న భోజనం అందిస్తుందని, డిజిటల్ టీవీల ద్వారా బోధన అందిస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పిస్తుందని, తద్వారా ప్రభ/త్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రణమల్ల శ్రీమతమ్మ, ఉపాధ్యాయులు, ఎస్.పారిజాత, సిహెచ్.దుర్గ భవాని, ఎన్.క్రాంతి, ఆశా బేగం, పురుగుల రాములు, జంపాల రాజు, శ్రీధర్, కమిటీ సభ్యులు బందెల పావని, ఆకుల సరిత, గోలి అనిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రానికి చెందిన కోడూరు మల్లేష్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. కుటుంబ పరిస్థితులు బాలేనందున నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేష్ కుటుంబానికి మొహర్రం కమిటీ సభ్యులు అతని కుటుంబ సభ్యులకు 20వేలు అందించి ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోముల ఏక స్వామి, నాగెల్లి కాసిం, మాదరబోయిన శేఖర్, ఎండి.గౌస్, నాగెల్లి మహేష్, ఉస్మాన్, రాము, ప్రవీణ్, భరత్, వెంకట్, మధు, రమేష్, ఆదిల్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు

నేరేడుచర్ల జూన్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సదుపాయాలు లభిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి పానుగోతు చత్రునాయక్, మున్సిపల్ కమీషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిలు కోరారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటకార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచుకొనే సదవకాశంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ఉపాద్యాయులు ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు గల సౌకర్యాల కల్పన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, ఎస్ఎస్‌సిలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్న తదితర అంశాలను కరపత్రాల ద్వారా వివరిస్తూ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలనుప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది, నాణ్యమైన విద్య అందిస్తున్నారని, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరంప్రదానోపాధ్యాయులు బట్టు మధు, బడి




బాట తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ ఇంజమూరి శ్రావణి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ చిలకరాజు శ్రీను, విశ్రాంత ప్రదానోపాధ్యాయులు పూర్ణచంద్రారెడ్డి, బుద్దారెడ్డి, మెప్మా ఆర్‌పిలు ఉష, సరిత, నాగలక్ష్మి, కృష్ణకుమారి, రోజా, నాగమణి, కళ్యాణి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయలు పద్మావతి, సైదులు, రషీద్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, ప్రభాకర్‌రెడ్డి, మాధవి, నరిసింహారావు, భవాని, కళ్యాణి, స్రవంతి, కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, నగేష్, పద్మ, లాల్ సాహెబ్, విజయలక్ష్మి, సరస్వతి, వెంకటేశ్వర్లు

# రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 6 ప్రభాతవార్త



జూన్ 11న హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురంలో జరిగే సీపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనులు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని అమర వీరుల స్మారక భవనంలో జూన్ 11న జరిగే సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో నిర్వహించే హుజూర్‌నగర్ పట్టణం, హుజూర్‌నగర్ మండలం, మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి మండలాల రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మోడీ కేంద్రంలోరెండుసార్లు అధికారంలో ఉండి అనుసరించిన విధానాల మూలంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి ప్రతిష్ట మసకబారిందన్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేసిన మోడీని అయోధ్యలో ఆ పార్టీ అభ్యర్థిని ఓడించడం చెంపపెట్టు అన్నారు. 400 సీట్లు వస్తాయని విస్తృత ప్రచారం చేసిన మోడీకి సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసే మ్యాజిక్ ఫిగర్ కూడా రాలేదని విమర్శించారు. కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతతత్వ విధానాలతో దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే మోడీని, బిజెపిని ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా ప్రజాస్వామ్య శక్తులు ఇండియా కూటమికి మద్దతివ్వాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా రాజకీయాలు వేగంగా మారుతున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను చైతన్యం చేయడం కోసం రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం వీరమల్లు, పాశం వెంకటనారాయణ, తురక వీరయ్య, రేపాకుల వీరస్వామి, చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు, శీలం వెంకన్న, జి.శ్రీను, ఎలక సోమయ్య, తిరపతయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం శిక్షణ సదస్సులో కార్యకర్తలంతా పాల్గొనాలి

మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన మండల సిపిఎం శాఖ సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ ఈ నెల 11, 12 తేదీల్లో హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో జరుగు శిక్షణ సదస్సులో అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. నిత్యం ప్రజా సమస్యల గురించి ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసి ప్రజలకు మేలు చేసే విధానం, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాల్సిన విధానాలు, నిరుపేద కుటుంబాలకు అండగా ఉండే విధానాల గురించి ప్రధానంగా శిక్షణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నర్సింహారావు, గుండు సైదులు, ఉన్నారు



మరియమ్మ, బత్తుల సైదులు, అశోక్, నరేష్, అంజి, శంభయ్యతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు హుజూర్‌నగర్ జిల్లా అదనపు న్యాయమూర్తి రాక

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా నియమించబడిన జిల్లా న్యాయమూర్తి శ్యాంశ్రీ బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా హుజూర్‌నగర్‌కు వస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదులంతా హాజరై పుష్ప గుచ్ఛాలతో జిల్లా న్యాయమూర్తి శ్యాం శ్రీకి స్వాగతం పలకాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని సన్మానించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# పని ప్రదేశంలో ప్రతిఒక్కరు భాద్యతయుతంగా పనిచేయాలి : జీఎం

ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త6:

ప్రమాదాలు లేని సింగరేణి సంస్థ కోసం సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు అధికారి పనిచేయాల్సిన అవసరం ఉందని ఏరియా జీఎం జాన్‌ఆనంద్ సూచించారు. ఈ సందర్భంగ గరువారం జేకే ఓసీలో జరిగిన ప్రమాదాల నివారణ అవగాహన సదస్సులో అయన పాల్గొని మట్లాడుతూ, పనిప్రదేశంలో అనుభవం కలిగిన కార్మికులు, సూపర్‌వైజర్లు, అదికారుల మాటలను, సూచనలను, సలహాలను కచ్చితంగ కార్మికులు పాటించాలన్నారు. యంత్రాలపని గంటలను పెంచాలని, సంస్థ బొగ్గు ఉత్పత్తి లక్ష్యన్ని సాధించాలన్నారు. ఈ సమావేశంలో ఓసీ పీలో బొల్లెం వెంకటేశ్వర్లు, మేనేజర్ పూర్ణచందర్ రావు, నర్సింహరావు, చిన్నయ్య, గుర్తింపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి ఉత్సవాలు

నేరేడుచర్ల జూన్ 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఘన విజయంపట్ల ఆనందోత్సాహాలతో పండ్లు పంపిణీ చేసి ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిది, నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా టిడిపి అధికారంలో లేకపోయినా పార్టీయే ప్రాణంగా నేటికి పార్టీని మరువలేదని, నాటి యువతరానికి పార్టీచేసిన సంక్షేమ పథకాల పట్ల అవగాహన అధిష్టానం కల్పించాలని, తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అభివృద్ధి కోసం చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యడవెల్లి వెంకట కృష్ణ, ఇంజమూరి గణేష్, పలువురు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# బడి బాటకార్యక్రమాలనుశ్రద్ధగానిర్వహించాలి

మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో వెంకట రామాపురం, ఎర్రగట్టు తండా, వేపలమాదారం, రేవూరు, రామాపురం, యతిరాజపురం తండా, దుబ్బతండా, వెల్లటూరు కాలనీ, కందిబండ, నల్లబండగూడెం, గాంధీనగర్ తండా, హేమ్లా తండా, జగ్గు తండా, కప్పలకుంటతండాతోపాటు వివిధ గ్రామాల్లో గురువారం బడి బాట కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంఈవో భూక్య సైదానాయక్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమాల పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామ గ్రామాన వీధి వీధినా ర్యాలీలు నిర్వహిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలు వివరిస్తూ ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలని, మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య నిండుగా ఉండాలని అన్నారఈ కార్యక్రమాల్లో అన్ని గ్రామాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది, స్కూల్ కమిటి సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆక్రమణదారుల నుంచి అటవీ భూములను కాపాడాలి

మేళ్లచెరువు జూన్ 6 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారం గ్రామ పరిధిలోగల అటవీ భూములు, డీ ఫారెస్ట్ భూములను అనేక మంది ఆక్రమించుకుంటున్నారని, తమ తమ ఉపాయాలతో, బలాలతో కబ్జా చేసుకుంటున్నారని, ఆక్రమణదారుల నుండి అటవీ భూములను కాపాడాలని గురువారం జిల్లా కలెక్టర్‌కు, మండల అధికారులకు స్థానిక దళితులు వినతి పత్రాలను అందజేశారు. నాగారం పరిధిలోగల డీ ఫారెస్ట్, ఫారెస్ట్, వివిధ ప్రభుత్వ భూములను నిరుపేద దళిత కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఎకరం చొప్పున ఇవ్వాలని, దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని మాదారం గ్రామానికి చెందిన దళితులంతా ముక్తకఠంతో కోరారు. ఈ కార్యక్రమాల్లో వేపలమాదారంలో దళిత సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

# సిఎస్ చర్చిలో గుడి పండుగ వేడుకలు

*నాగారం, జూన్ 6, ప్రభాతవార్త :*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రభుదాస్ మెమోరియల్ చర్చిలో గుడి పండుగ కార్యక్రమం గురువారం సంఘ కాపరి జసయరాజ్ ఆధ్వర్యంలో మరియు సంఘ పెద్దలు కర్నే మాణిక్యం మరియు సంగం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి రెవరెండ్ గ్రూప్ చైర్మన్ పురుషోత్తం హాజరై ప్రసంగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు. అనంతరం జీ రత్నాకర్ పాస్టర్ బదిలీపై వెళ్తుండగా సంఘ కాపరి మరియు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సెక్రటరీ కడారి సోమయ్య పాస్టర్ సెక్రెటరీ జక్కుల రాజు పాసిటర్ ట్రెజరర్ ముదిగొండ లాజరు గోరంట్ల లక్ష్మయ్య మేడ యాదగిరి చిలుకూరి కిరణ్ నీరుడు జోసెఫ్ యూట భాస్కర్ రెబల్ కరుణ యూత్ సభ్యులు మహిళా సంఘం సభ్యులు ముదిగొండ కలమ్మ యాట వసంత గోరంట్ల జయమ్మ బోడ సంధ్య సంగెం యాదమ్మ ఏరు గీత గొడిశాల అరుణ చిలుకూరి కృప బూర్గుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# 17 లక్షల 40వేలకు దేవాలయ భూమి కౌలు వేలం

## దేవాదాయ శాఖ అధికారి కుశలయ్య

*నూతనకల్,6జూన్,ప్రభాతవార్త:*



మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పరిధిలోని ఉన్న భూమి సుమారు 100.20ఎకరాలు సంవత్సరం కౌలు గురువారం దేవాలయంలో వేలం నిర్వహించినట్లు దేవాదాయ శాఖ అధికారి కుశలయ్య తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అదే గ్రామానికి చెందిన కొంపెల్లి నాగరాజు 17 లక్షల 40 వేల రూపాయలకు వేలం పాడి అట్టి భూమి కౌలును దక్కించుకున్నట్లు తెలిపారు.తుంగతుర్తి సిఐ శ్రీను నాయక్ ,స్థానిక ఎస్ఐ జె.సైదులు,మద్దిరాల,ఆత్మకూర్ ఎస్ఐలతోపాటు ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తుతో వేలంపాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాఖ అధికారులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు చేపట్టిన పనులను పూర్తి చేయాలి

*వేములపల్లి ప్రభాతవార్త:*



ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులన్నింటిని పాఠశాల పున: ప్రారంభం నాటికి పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి ఆదేశించారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి మరమ్మతులతో పాటు తరగతి గదిలో ఎలక్ట్రిఫికేషన్ పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ 12 నాటికి సిద్ధంగా ఉంచాలని కోరారు. విద్యార్థులకు వసరమైన పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు మండల కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని, సత్వరమే పాఠశాలలకు పంపాలని అధికారులను ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టిస్తున్నామని, దుస్తులు జూన్ 10లోపు అన్ని పాఠశాలలకు చేరాలని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, తల్లుల కమిటీ సహకారంతో ఉపాధ్యాయులు ప్రతిరోజు గ్రామంలోని బడి ఈడు పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందుతుంది అనే భరోసాను కల్పించి నమోదు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు బూరుగు రమేష్, వెంకట్ రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం

*తుంగతుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండలం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంపటి గ్రామంలో వైద్యుల ఆధ్వర్యంలో గురువారం ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, ఆరోగ్య సేవల గురించి, ఆరోగ్య శ్రీ తదితర వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టు రోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్న వారిని గుర్తించి వైద్యశాలకు తీసుకరావాలని తెలిపారు. గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సయ్య, హెచ్ఈవోలు సముద్రాల సూరి, రవికుమార్, సైదమ్మ, జానకమ్మ, ఖాజాబీ, యాదగిరి గాజుల సోమయ్య, చారి, నాగరాజు, నవీన్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజుతండాలో బడిబాట కార్యక్రమం

*తుంగతుర్తి, జూన్ 6 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుడితండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాజుతండా ప్రధానోపాధ్యాయులు శ్రీ గోనుల వెంకన్న ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, స్వయం సహాయక గ్రూప్ సభ్యులతో, విద్యార్థులు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సమాఖ్య వారితో బడిబాట కార్యచరణపై సమావేశం నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి లకావత్ బిచిలి, అంగన్‌వాడి టీచర్ శ్రీమతి గుగులోతు రజిత, గ్రామ సమాఖ్య సహాయకులు శ్రీ గుగులోతు నర్సింగ్ నాయక్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు స్వయం సహాయక గ్రూపు సభ్యులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొండలో బడిబాట కార్యక్రమం

*తిరుమలగిరి, జూన్ 6, ప్రభాతవార్త :*



ఆదేశానుసారం గురువారం నాడు ఎమ్‌పిపిఎస్ ఎస్‌సి కాలని తొండ నందు ప్రొఫెసర్ జయశంకర్ బాడిబాటని ప్రారంభించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం మొదటి అడ్మిషన్ బాషమల్ల ఇసాక్ ఎల్‌కెజి నందు అడ్మిషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె. అశోక్ రెడ్డిక, ఉపాధ్యాయులు జి. మురళి, ఎస్‌కె. జానిబేగం, అంగన్వాడీ టీచర్, బి. అశ్విని మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చామలను కలిసిన తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు

*తిరుమలగిరి, జూన్ 6, ప్రభాతవార్త :*



భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా రెండు లక్షలకు పైగా మెజార్టీతో గెలిపించిన పార్లమెంట్ సభ్యులు చామల క ఇరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరాల వీరేష్ ఎన్ఎస్‌యుఐ జిల్లా అధనయక్షులు కందుకూరి అంబేద్కర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు కందుకూరు లక్ష్మయ్య కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# చామలని మర్యాదపూర్వకంగా కలిసిన నాతి వెంకన్న

*నాగారం, జూన్ 6, ప్రభాతవార్త :*



ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి భువనగిరి ఎంపీగా భారీ మెజార్టీతో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాతి వెంకన్న గౌడ్ గురువారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనని శాలువాతో సన్మానించారు. నిరంతరం ప్రజాసేవలో ముందుండి మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట రాములు శ్రీనివాస్ రమేష్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-I పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## - నకిలీ విత్తనాల విక్రయాలపై కఠినచర్యలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈనెల 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ, వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, స్కూల్ యూనిఫామ్‌లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ఈనెల 9న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు 14కేంద్రాలలో 3,697మంది హాజరవుతున్నందున ప్రశాంత వాతావరణంలో పరీక్ష సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపడుతున్నామన్నారు. అదేవిధంగా స్కూల్ యూనిఫాంలు వందశాతం సిద్ధం చేశామని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లను సన్నద్ధం చేయాలని, జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నపత్రాలు చేరుకుంటున్నందున వాటిని భద్ర పరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష సమయంలో మూడు గంటలపాటు జిరాక్స్ సెంటర్లను పూర్తిస్థాయిలో మూసివేయించాలన్నారు. స్ట్రాంగ్‌రూం నుంచి పరీక్షా కేంద్రానికి ప్రశ్నపత్రాలు తిరిగి పరీక్షా కేంద్రం నుంచి జవాబుపత్రాలు రిసెప్షన్ సెంటర్‌కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్‌రూం నుంచి పోలీస్‌బందోబస్తుతో తీసుకొని వెళ్లి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందచేయాలని, రిసెప్షన్ సెంటర్‌లో టీజీ పీఎస్‌సీ అధికారులకు అందచేయాలని ఆదేశించారు.

**-వానాకాలం పంటకు సమృద్ధిగా ఎరువులు, విత్తనాలు ఉంచాలి..:**

వానాకాలం పంట సీజన్ ప్రారంభమవుతుందని, రైతులకు అవసరమైన అన్నిరకాల విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే 20నుంచి 25రోజుల వ్యవధిలో చాలావరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని ఈసమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకిలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని, సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలన్నది విస్తృతంగా నరపచారం చేయాలని సీఎస్ అధికారులకు సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు.



వానాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చిరొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని, వరి సన్నరకాల విత్తనాల స్టాక్‌లు ఉంచాలని తెలిపారు. ప్రధానంగా పత్తివిత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేనిపక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో ఎక్కడ నాటువేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, వితనతనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే రైతులను అప్రమత్తం చేయాలని, నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పీడీయాక్టు కింద కేసులను నమోదు చేయాలన్నారు. వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతునేస్తం కార్యక్రమం కింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్ పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.

**-మిషన్ భగీరథ తాగునీటి స్థితిగతులను పరిశీలించాలి..:**

తాగునీటి సరఫరా జిల్లాస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతీ ఇంటికి సరిపడ తాగునీరు సకాలంలో సరఫరా అయేనయందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సీఎస్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఇంటిని సందర్శించి మిషన్ భగీరథ తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు. అదేవిధంగా సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ జ్యూట్, బట్టసంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే ప్రతీ విద్యార్థికి రెండుజతల స్కూల్ యూనిఫాం కుట్టించి అందచేయాలని సీఎస్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీపీ పీ.సీతారాం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మొగులప్ప, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

## -గర్భిణి స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## -జిల్లా వైద్యాధికారి కళావతిబాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త



జిల్లాలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. గురువారం వైద్యఆరోగ్యశాకలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌తో కలసి మాట్లాడుతూ ప్రసూతి మరణం అనేది గర్భవతిగా ఉన్నప్పుడు తీవ్రతరం కాబడిన ఏదైనా కారణంచేత మరణించిన మహిళను మాతృమరణం అంటారని పెర్కొన్నారు. ఒక గర్భిణీ స్త్రీ గర్భం ధరించిన వెంటనే కుటుంబ సభ్యులకు గాని దగ్గరల్లోని ఆరోగ్య కార్యకర్త వద్ద నమోదు చేసుకొని క్రమం తప్పకుండా వైద్యులను పరీక్షలు చేయించుకో వాలన్నారు. భవిష్యత్తులో ప్రసూతి, నవజాత శిశువుల అనారోగ్యం, మరణాలను నివారించడానికి సురక్షితమైన మాతృత్వ సేవల నాణ్యతలను మెరుగుపరుచడం,



నవజాత శిశువు ఆరోగ్య సేవలను పొందడంలో భవిష్యత్తులో లోపాలను గుర్తించవచ్చన్నారు. ప్రసవ సమయంలో ప్రతి యెటా అరిమిలియన్ మంది మహిళలు మరణిస్తున్నారని అంచనా వేయబడిందని ప్రసవ సమయంలో జీవించి ఉన్న మరో 7మిలియన్లకు పైగా మహిళలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య గణంకాల వల్ల తెలుస్తుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూడి డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళిధర్, డాక్టర్ వెంకట్రాములు,, ప్రొగ్రాం అధికారులు డాక్టర్ బిందుశ్రీ, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ విద్య, డాక్టర్ వీరన్న, డిప్యూటి మాస్‌మీడియా ఆఫిసర్ ప్రసాద్, హెల్త్ ఎడ్యు కేటర్‌లు మహేం దర్‌రెడ్డి, పురుషోత్తం, కేవి రాజు, గీత, ఇంచార్జ్ డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, ఎన్‌హెచ్‌ఎం డిపిఓ రుక్ముద్దిన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

## -మూడు రౌండ్ల కౌంటింగ్ పూర్తి

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

మూడో రౌండ్ పూర్తి అయ్యేసారికి 18వేల 878ఓట్ల ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న ఉన్నారు. తక్కువ ఓట్లు వచ్చిన వారిని ఆఫీసర్స్ ఎలిమినేషన్ చేస్తున్నారు. మూడు రౌండ్లలో మొత్తం 2,85,000 ఓట్ల లెక్కింపు జరిగింది. నాలుగో రౌండ్లో 48013 ఓట్లు లెక్కించాల్సినవి ఉన్నాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏ అభ్యర్థికి రాని 50% ఓట్లు, రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాతే తెలువనున్న ఫలితం.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

కురవి, ప్రభాతవార్త



వర్షాకాలం సమీపిస్తుండడంతో సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష అన్నారు. గురువారం మండలంలోని నేరడ ఐఏఎం సబ్‌సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పరిశుభ్రతపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాదులకు సంబందించి అన్ని రకాల మందులను సబ్‌సెంటర్‌లో అందుబాటులో ఉంచు కోవాలన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ సీజనల్ వ్యాదులు దరిచేరకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విరాజిత, సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, ప్రభాతవార్త

ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో ప్రవేశాలకు ధరఖాస్తులను అర్హులైన అభ్యర్థుల నుండి ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి కల్పనా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఇంటర్, డిగ్రీ, పిజి, బి.ఎడ్, ఐటిఐ చదువుతున్న విద్యార్థులు ధరకాస్తు చేసుకోవచ్చన్నారు. స్కాలర్‌షిప్‌కు అర్హులైన బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ విద్యార్థులకు ఆయా నిష్పత్తిలో సీట్లు కేటాయించబడుతాయన్నారు. వివిధ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ప్రభుత్వం సప్లై చేసే సన్న బియ్యంతో మెనూ ప్రకారం భోజన వసతులు కల్పించబడుతాయన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9948322446, 6305208131 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## -నోడల్ అధికారి శ్రీనివాసరావు

నల్లబెల్లి, ప్రభాతవార్త



అనుభవం, అంఖితభావం అర్హత కలిగిన ఉపాధ్యా యులచే నిర్వహించబడు తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండలంలోని రంగాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానో పాధ్యాయుడు, నోడల్ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనంలో 2024-25వ విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలకు అందించే పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల ద్వారా వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోట్ బుక్స్‌లను అందజేస్తుందని ఆయన తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొదటి దశలో భాగంగా 8 శాతం పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ వచ్చాయని మిగతా 20 శాతం పాఠశాలలు ప్రారంభం అయ్యే రోజు వరకు విద్యార్థులకు అందజేయబడుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, క్రీడాసామాగ్రి అందజేయ బడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినయోగ పర్చుకోవాలని ఆయన కోరారు. కార్పొరేట్ పాఠశాలల్లో చదువు కొనుక్కోవాల్సి వస్తుందని అంతకంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం, అర్హతల ఉపాధ్యాయులచే రెట్టింపు విద్య లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దూసుకుపోతున్న తీన్మార్













మొదటి పేజీ తరువాయి

12 జిల్లాల్లో 4,63,839 ఓట్లు ఉండగా మే 27న జరిగిన పోలింగ్లో 3,36,013 ఓట్లు పోలయ్యాయి. 96 టేబుల్స్ పై నాలుగు రౌండ్లు మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తున్నారు. మూడు రౌండ్లు లెక్కింపు పూర్తి అయ్యేసరికి తీన్మార్ మల్లన్న 18,878 కోట్ల మెజార్టీని సాధించారు. మూడు రౌండ్లు లెక్కింపు పూర్తి అయ్యేసరికి 23,784 చల్లని ఓట్లు నమోదు అయినట్లు సమాచారం. 2, 88,000 ఓట్లు లెక్కించారు. నాల్గవ రౌండులో 48,013 ఓట్లు లెక్కించాల్సి ఉంది. నాలుగ రౌండ్ పూర్తయ్యేసరికి తీన్మార్ మల్లన్న18,565 ఓట్ల మెజార్టీ లో మల్లన్నకు1,22,813 ఓట్లు రాగా, రాకేష్ రెడ్డికి1,04,248 ఓట్లు ప్రేమేందర్ రెడ్డి కి43,313 ఓట్లు గెలుపుకు కావలసిన కోట ఓట్లు1,55,095 రావలసి ఉండగా ఏ అభ్యర్థికి రాకపోవడంతో రెండవ ప్రాధాన్యత కోర్టు లెక్కించక ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ దాసరి హరిచందన విలేకరులకు తెలిపారు.చెల్లుబాటైనా ఓట్లలో సగాని కంటే ఎక్కువ ఓట్లు పొందిన వారిని విజేతగా ప్రకటిస్తారు. లేని పక్షంలో రెండవ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు చేపడతారు. మూడవ రౌండ్ పూర్తయ్యేసరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 1,06,234 ఓట్లు సాధించగా, టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి 87,356 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి కి 34,516 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్ కుమార్ కు 27,493 ఓట్లు వచ్చాయి. మూడు రౌండ్లు పూర్తయ్యేసరికి 2,64,216 ఓట్లు వ్యాల్యూడ్ అయ్యాయి. నాలుగవ రౌండ్లో టేబుల్ కు 500 ఓట్లు చొప్పున లెక్కిస్తున్నారు. 52 మంది అభ్యర్థులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఒక్కొక్క బ్యాలెట్ పేపర్ ను ఏజెంట్లకు చూయించి సదర అభ్యర్థి బాక్సులో పెడుతున్నారు. అధికారులు కౌంటింగ్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలప్పుడు రాహుల్ బొజ్జ, కలెక్టర్ దాసరి హరిచంద న, ఎస్పీ చందనా దీప్తి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

మొదటి ప్రాధాన్యత ఓట్లకు సంబంధించి ఏది ఏమైనాప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, టిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి మధ్య పోటీ ఉంది. అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. నల్లగొండలో కౌంటింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలను కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించడం లేదు. నాలుగో రౌండు పూర్తయ్యేసరికి స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్ 29,697 ఓట్లు సాధించారు. ఫలితము రేపు వచ్చే అవకాశం ఉంది. ఇది ఇలా ఉండగా తీన్మార్ మల్లన్నకు చల్లని ఓట్లు అధికంగా పడ్డట్లు తెలుస్తోంది. కొందరు గ్రాడ్యుయేట్లు జై మల్లన్న, మరికొందరు గ్రాడ్యుయేట్లు ఐ లవ్ యు తీన్మార్ మల్లన్న రాసి మరి ఓట్లు వేశారు. దీంతో ఎక్కువగా చల్లని ఓట్లు నమోదు అవుతున్నట్లు సమాచారం. అదేవిధంగా జై రాకేష్ రెడ్డి ఫోన్ పే నెంబర్లు వంటి తప్పుడు రాతలతో ఓట్లు వేశారు. అభ్యర్థుల గెలుపు ఓటముల పై చల్లని ఓట్ల ప్రభావం చూపుతుంది. బ్యాలెట్ పేపర్లపై ఏ విధమైన రాతలు రాయకూడదు. ఒకవైపు కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. టిఆర్ఎస్ గెలుపును అడ్డుకునేందుకు తప్పుడు మార్గాలు అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఏజెంట్ సంతకం లేకుండానే కాంగ్రెస్ అభ్యర్థి మెజార్టీ సాధించారని ప్రకటించడం సరైంది కాదన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగే అవకాశాలు ఉన్నాయని ఆరోపించారు. టిఆర్ఎస్ అభ్యర్థి ఆరోపణలపై కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న స్పందించారు. ఓటమిపాలవుతున్నామని భయంతో టిఆర్ఎస్ నేతలు రిటర్నింగ్ ఆఫీసర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని టిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారనితీన్మార్ మల్లన్న అన్నారు. టిఆర్ఎస్ నాయకులు ప్రెస్టేషన్లో ఉన్నారన్నారు. కాంగ్రెస్పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బోగస్ ఓట్లతో గెలుపొందాలని టిఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టి గెలుపొందాలని ప్రయత్నించారన్నారు. 50 శాతం ఓట్లు ఎవరికి రాకపోవడంతో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఎలిమినేషన్ ప్రక్రియను చేపట్టారు. నేడు ఫలితము వెలువడనుంది.

















